# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

prajakshetram.in



అతి కొద్ది కాలంలోనే ఆదరణ పొందిన 'ప్రజాక్షేత్రం' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని మండలాల వారిగా నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా

రిపోర్టర్లు కావలెను

అనుభవం గలవారికి ప్రాధాన్యం ఇవ్వబడును

ప్రజాక్షేత్రం

కాల్ : 9177920459



సంపుటి - 01 | సంచిక : 273 | హైదరాబాద్ | బుధవారం 19 - 02 - 2025 | పేజీలు - 6 | వెల.4/-


## సైబర్ నేరాలతో..

# సమాజానికి ముప్పు

- రోజుకో కొత్త రూపంతో సైబర్ నేరగాళ్ల మోసాలు
- గతేడాది దేశవ్యాప్తంగా రూ.22,812కోట్ల దోపిడీ
- సోషల్ మీడియాలో అవాస్తవాల వ్యాప్తి
- అడ్డుకట్ట వేయకపోతే ఆర్థిక వ్యవస్థకూ నష్టం
- సైబర్ నేరాల కట్టడిలో రోల్ మోడల్ తెలంగాణ
- సాగు, ఏఐలలో బ్రెజిల్‌తో ఒప్పందం, ఎంవోయూ
- తెలంగాణను దేశానికే రోల్‌మోడల్‌గా మారుస్తాం
- రాష్ట్రాన్ని దేశంలోనే సైబర్ సేఫ్ స్టేట్‌గా మార్చేందుకు కృషి ఇప్పటికే ఏడు సైబర్ క్రైమ్ ఠాణాల ఏర్పాటు
- సైబర్ సెక్యూరిటీ బ్యూరో, హెల్ప్‌లైన్ ఉన్న అతికొద్ది రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటి
- సోషల్ మీడియాలో ఫేక్ న్యూస్‌ను నియంత్రించాల్సిందే
- షీల్డ్ కాంక్లేవ్2025 సదస్సులో సిఎం రేవంత్‌రెడ్డి



సైబర్ నేరాలు సమాజానికి ముప్పుగా పరిణమించాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రతి క్షణం ఎక్కడో ఒకచోట సైబర్ నేరం జరుగుతుండటం ఆందోళన కలిగించే అంశమన్నారు. ఒకప్పుడు దొంగలు ఇంట్లోకి చొరబడి దొంగతనాలు చేసేవారని, ఇప్పుడు కంటికి కనిపించకుండా ల్యాప్‌టాపలు, సెల్‌ఫోన్లలోకి చొరబడి ఉన్నదంతా దోచుకుంటున్నారని పేర్కొన్నారు. గతేడాది దేశవ్యాప్తంగా సైబర్ నేరగాళ్లు రూ.22,812 కోట్లు దోచుకున్నట్లుగా అంచనాలు ఉన్నాయని తెలిపారు. సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయకపోతే భవిష్యత్తులో పౌరులకు, ఆర్థిక వ్యవస్థకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో హెచ్‌ఐసీసీలో షీల్డ్-2025 పేరుతో 'బాధితులకు రక్షణ కవచంగా సైబర్ భద్రత-డిజిటల్ భవిష్యత్తు' అనే అంశంపై రెండు రోజులపాటు నిర్వహిస్తున్న సదస్సును సీఎం రేవంత్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. దీంతోపాటు సైబర్ సెక్యూరిటీ బ్యూరో కేంద్రంగా కొత్తగా ఏర్పాటు చేసిన సెక్యూరిటీ ఆపరేషన్స్ సెంటర్ (సీవోసీ), సైబర్ ఫ్యూజన్ సెంటర్ (సీఎఫసీ)లను వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. సైబర్ నేరాల కట్టడిలో తెలంగాణ రాష్ట్రం దేశానికే రోల్ మోడల్‌గా నిలిచిందన్నారు.

## వెనుకబడిన కులాలకు మొదటి ప్రాధాన్యత కల్పించాలి..

-కులాలకు న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తా..

-జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ...



ముషీరాబాద్ ఫిబ్రవరి 18(ప్రజాక్షేత్రం): వెనుకబడిన కులాలకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని ఎమ్మార్పీఎస్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు. అన్ని కులాలకు న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ రాష్ట్ర మాల దాసరి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రెండ్ల సోమయ్య అధ్యక్షతన ఎస్సీ వర్గీకరణలో మాల దాసరి కులాన్ని గ్రూప్ చేర్చాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా హాజరైన మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణలో అన్ని కులాలకు సమన్వయం జరగాలని ఎమ్మార్పీఎస్ మొదటి నుండి పోరాటం చేయడం జరుగుతుందని అన్నారు. మాల దాసరి కులం చేస్తున్న పోరాటానికి ఎమ్మార్పీఎస్ ఎల్లప్పుడు సంఘీభావంగా ఉంటుందని తెలిపారు. అన్ని రంగాలో అభివృద్ధి చెందిన మాల సామాజిక వర్గం తోటి మాల దాసరి కులం విద్యా, ఉద్యోగ రంగంలో తీవ్ర అన్యాయం జరుగుతుందని గుర్తు చేశారు. గత 30 ఏండ్ల సంవత్సరాల నుంచి జరుగుతున్న ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో మాల దాసరి కులం ఎందుకు ఈ ఉద్యమంలో పాల్గొనలేదని అన్నారు. మాదిగల కోసమే జరుగుతున్న ఈ అన్ని వర్గాలకు జనాభా నిష్పత్తి ప్రకారం జరగాలని మొదటి నుండి ప్రయత్నాలు చేస్తున్న విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నానని అన్నారు. ఏ కులానికి అన్యాయం జరిగినా మీరు చేస్తున్న పోరాటానికి నేను ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని తెలిపారు. మరొకసారి ప్రభుత్వం పునరాలోచించి మాల దాసరి కులానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ మాల దాసరి సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## మహాకుంభ్ కాదు.. మృత్యుకుంభ్!

-ఏర్పాట్లలో యూపీ ప్రభుత్వం విఫలం బెంగాల్ సీఎం మమత ధ్వజం



యూపీలోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభ్.. 'మృత్యుకుంభ్'గా మారుతోందని పశ్చిమబెంగాల్ సీఎం మమత వ్యాఖ్యానించారు. మంగళవారం రాష్ట్ర అసెంబ్లీలో ఆమె మాట్లాడుతూ యోగి సర్కార్‌పై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కుంభమేళాలో జరిగిన తొక్కిసలాట ఘటనలో చాలా మంది చనిపోయారని, యూపీ ప్రభుత్వం బాధిత కుటుంబాలకు ఎంత పరిహారం ఇచ్చిందని ప్రశ్నించారు. తొక్కిసలాటలో చనిపోయిన తమ రాష్ట్రానికి చెందిన వారి మృతదేహాలకు పోస్టుమార్టం కూడా చేయలేదని, తమ ప్రభుత్వం పోస్టుమార్టం చేసిందన్నారు. మరణాలకు సరైన కారణం తెలియకుంటే.. ప్రభుత్వం పరిహారం ఎలా ఇస్తుందని ప్రశ్నించారు. మహాకుంభ్‌లో భక్తులకు సరైన ఏర్పాట్లు కూడా చేయలేదని, చేసిన ఏర్పాట్లలోనూ అసమానతలు ఉన్నాయని, అ?ధికారులకు సరైన ప్రణాళికలు లేవని విమర్శించారు. 'ఇది మృత్యుకుంభ్..! నేను మహాకుంభ్‌ను, గంగా మాతను గౌరవిస్తాను. అయితే ఈ కార్యక్రమానికి సరైన ప్లానింగ్ లేదు' అని మమత అన్నారు. డబ్బున్న వాళ్లు, వీఐపీలకు రూ.లక్షతో క్యాంపులను(టెంట్లు) అందుబాటులో ఉంచారని, అయితే పేదల కోసం ఎలాంటి ఏర్పాట్లు లేవని పేర్కొన్నారు. సీఎం మమత వ్యాఖ్యలపై బీజేపీ నేత సువేందు అధికారి స్పందించారు. ఆమె చేసిన వ్యాఖ్యలు హిందువులు, మహాకుంభమేళాపై దాడిగా అభివర్ణించారు. హిందూ సమాజం, సాధువులు నిరసన తెలపాలని కోరారు.

# ఆక్వాతో అభివృద్ధి

- ఏపీకి గ్రోత్ ఇంజన్‌గా ఆక్వా పరిశ్రమ
- టెక్నాలజీ వాడితే అద్భుత ఫలితాలు
- నూతన పద్ధతులతో 30% వృద్ధి సాధ్యం
- ఏఐతో రొయ్యల వ్యాధులు విశ్లేషించవచ్చు
- ప్రకృతి సేద్యంతో ప్రపంచవ్యాప్త డిమాండ్
- ఆక్వా రంగానికి ప్రభుత్వ ప్రాధాన్యం
- నిబంధనల ప్రకారమే సాగు చేపట్టాలి
- 'ఆక్వా టెక్ 2.0' సదస్సులో సీఎం



రాష్ట్ర ఆర్థిక పరిపుష్టికి ఆక్వా రంగం గ్రోత్ ఇంజన్‌గా నిలుస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. టెక్నాలజీని వాడితే ఆక్వా రంగంలో మరిన్ని అద్భుత ఫలితాలు సాధించవచ్చన్నారు. ఖర్చులు తగ్గించేందుకు, నాణ్యత పెంచేందుకు కృత్రిమ మేధ (ఏఐ)ను ఆక్వా రంగంలోనూ విరివిగా వాడాలన్నారు. రొయ్యలకు ఏ జబ్బులు వచ్చే అవకాశం ఉందో ఏఐతో ముందే విశ్లేషించి తెలుసుకోవచ్చని, సరైన మందులతో ముందుగానే చర్యలు తీసుకోవచ్చని తెలిపారు. సాంకేతికను జోడించి, నూతన పద్ధతులు అవలంబిస్తే.. ఆక్వా రంగంలో 30% వృద్ధి రేటు సుసాధ్యం చేయవచ్చని చెప్పారు. విజయవాడలోని ఓ హోటల్‌లో గ్లోబల్ ఫోరం ఫర్ సస్టైనబుల్ ట్రాన్స్‌ఫర్మేషన్ (జీఎఫఎసటీ), ఏపీ మత్స్యశాఖ సంయుక్తంగా మూడు రోజుల పాటు నిర్వహించిన 'ఆక్వాకల్చర్ ఇన్నోవేషన్ టెక్-2.0' సదస్సుకు చివరిరోజైన మంగళవారం సీఎం

# ఏపి అక్రమాలను అడ్డుకోండి

- ♦ కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరగకుండా కేంద్రం జోక్యం చేసుకోవాలి
- ♦ కృష్ణా జలాల వినియోగం పర్యవేక్షణకు టెలీమెట్రీని ఏర్పాటు చేయాలి
- ♦ మేడిగడ్డపై విచారణను వేగంగా పూర్తి చేయాలి
- ♦ మూసీ రివర్ ఫ్రంట్‌కు నిధులు ఇవ్వాలి
- ♦ జలమంత్రుల సమావేశంలో మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి




కృష్ణా జల వివాదంలో కేంద్రం జోక్యం చేసుకోవాలని నీటి పారుదల, పౌర సరఫరాల మంత్రి కెప్టెన్ ఎన్ ఉత్తమ్ కుమార్‌రెడ్డి కోరారు. మూసీ నది, నీటిపారుదల ప్రాజెక్టులకు కేంద్ర నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. మం గళవారం జలశక్తి మంత్రిత్వ శాఖ ఉదయపూర్‌లో నిర్వహించిన 2వ అఖిల భారత రాష్ట్ర జల మం త్రుల సమావేశం 2025లో ఆయన తెలంగాణకు సంబంధించిన పలు కీలక అంశాలను ప్రస్తావించా రు. శ్రీశైలం ఆనకట్ట, నాగార్జున సాగర్ కుడి గట్టు నుండి కృష్ణా నది నీటిని ఆంధ్రప్రదేశ్ అక్రమంగా మళ్లించకుండా ఆపడానికి చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని కోరారు. కృష్ణా నది నీటి వినియోగాన్ని పర్యవేక్షించడానికి టెలిమెట్రీ పరికరాలను ఏర్పాటు చేయాలని కూడా ఆయన పట్టుబట్టారు.

# ఫోర్త్ సిటీ..

# ఓ రియల్ డ్రామా



- ♦ సొంత భూముల రేట్లు పెంచుకోవడానికే సిఎం రేవంత్ రెడ్డి ప్రయత్నాలు
- ♦ 36సార్లు ఢిల్లీకి పోయివచ్చినా.. 30 పైసలు కూడా తేలే
- ♦ ఆమన్‌గల్ రైతుదీక్షలో బిఆర్ఎస్వ ర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

420 దొంగ హా మీలు ఇచ్చి రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యార ని మాజీ మంత్రి బిఆర్ఎస్ కార్యనిర్వాహక అ ధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. సర్పంచ్ ఎన్నికలు వస్తున్నాయి కాబట్టే,పథకాల పేరుతో కాం గ్రెస్ ప్రభుత్వం డ్రామాలు చేస్తుందని ఆయ న ఎద్దేవా చేశారు. రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు ప ట్టణంలో మంగళవారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతుదీక్షలో కేటీఆర్ పా ల్గొని ప్రసంగించారు. సిఎం ప్రతి రైతుకు ఎకరా కు రూ. 17500 బకాయి పడ్డారని, ఈ సొ మ్మును వారి ఖాతాల్లో జమ చేశాకే స్థానిక సం స్థల ఎన్నికల్లో ఓట్లు అడగాలని స్పష్టం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంలో దుర్మార్గ పు పాలన నడుస్తుందని విమర్శించారు. ఈ దరిద్రపు పాలనలో ఏ ఒక్క వర్గం కూడా సంతోషం గా లేదని, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రైతులు రాజుల బతికారని, కేసీఆర్ రైతుబంధు వేస్తే రేవంత్ ఇంకా వేస్తాననే అంటున్నాడని విమర్శించారు.

## సైబర్ నేరాలతో..

# సమాజానికి ముప్పు

ఈ విషయంలో రాష్ట్ర పోలీసులు దేశంలోని మిగతా రాష్ట్రాల కన్నా ముందంజలో ఉన్నారని కితాబిచ్చారు. కేంద్ర ప్రభుత్వం సైతం ఇటీవల ఈ విషయాన్ని ప్రకటించిందని చెప్పారు. అయితే సైబర్ నేరగాళ్లు రోజుకో కొత్తరకం మోసంతో ప్రజల ముందుకు వస్తున్నారని తెలిపారు. కొత్త రూపాలు సంతరించుకుంటున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు పరిమితమైన విధానాలతో కేవలం ఒక రాష్ట్రం చేసే ప్రయత్నాలు ఫలితాలను ఇవ్వవని, రాష్ట్రాలన్నీ సమన్వయంతో దేశం యూనిట్‌గా పనిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు.

**డీప్ ఫేక్‌తో తప్పుడు ప్రచారాల వ్యాప్తి..**

సోషల్ మీడియా, డీప్ ఫేక్‌ను ఉపయోగించుకుని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, జరగని నేరాలు, దాడులు జరిగినట్లు అవాస్తవాలను వ్యాప్తి చేస్తున్నారని సీఎం రేవంత్ అన్నారు. అడ్డూ అదుపు లేకుండా జరుగుతున్న ఇలాంటి ప్రచారాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. సైబర్ నేరాలు ప్రపంచ దేశాలకే సవాలుగా మారాయని, ప్రతి క్షణం ఎక్కడో ఒకచోట సైబర్ నేరం జరుగుతుండటం ఆందోళన కలిగించే అంశమని పేర్కొన్నారు. నేరం ఎక్కడి నుంచి జరిగింది, నేరానికి పాల్పడింది ఎవరని గుర్తించి పట్టుకుని శిక్షించడంతోపాటు.. అసలు సైబర్ నేరాలు జరగకుండా అడ్డుకట్ట వేయడంపై దృష్టి సారించాలన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయడంతోపాటు బాధితులకు తక్షణ సహాయం కోసం 24/7 అందుబాటులో ఉండే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930ని ప్రతి ఒక్కరికీ షేర్ చేసి అవగాహన కల్పించాలని సూచించారు. సైబర్ సెక్యూరిటీ ఆవిష్కరణల్లో పెట్టుబడులు పెట్టడం, ఇంటెలిజెన్స్-షేరింగ్ ఫ్రేమ్‌వర్క్‌లను మెరుగుపరచడం, రాష్ట్రానికి సురక్షితమైన డిజిటల్ పర్యావరణ వ్యవస్థను నిర్ధారించడానికి కీలక భాగస్వామ్యాలను ఏర్పాటు చేయడంపై ప్రభుత్వం దృష్టి సారించిందని వివరించారు. సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేసేందుకుగాను ఆయా రాష్ట్రాలతో సమన్వయం సాధించడానికి దేశంలో ఒక కనెక్టింగ్ బ్రిడ్జ్‌లా ఈ సదస్సు ద్వారా ప్రయత్నించడం అభినందనీయమన్నారు.

**యువ నిపుణులను ప్రోత్సహించాలి..**

యువ నిపుణులు, విద్యార్థులు సైబర్ భద్రతలో కెరీర్‌లను చేపట్టేలా ప్రోత్సహించడం ద్వారా భవిష్యత్తులో ఈ తరహా నేరాలను పూర్తిస్థాయిలో అడ్డుకునేందుకు అవకాశం ఉంటుందని సీఎం చెప్పారు. సైబర్ భద్రతలో తెలంగాణను దేశంలోనే నెంబర్‌వన్‌గా నిలబెట్టడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. సైబర్ భద్రత విషయంలో ప్రపంచం మొత్తం హైదరాబాద్ వైపు చూస్తోందన్నారు. రాష్ట్రంలో సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధునాతన టెక్నాలజీతో పనిచేస్తోందని చెప్పారు. సైబర్ నేరగాళ్లు దోచుకున్న మొత్తంలో రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో పోలీసులు రూ. 350 కోట్లు ఫ్రీజ్ చేశారని, అందులో పెద్ద మొత్తాన్ని తిరిగి బాధితులకు అప్పగించారని తెలిపారు. టెక్నాలజీతో ప్రయోజనాలతోపాటు అదే స్థాయిలో ముప్పు కూడా ఉంటుందని, ఈ విషయంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని మంత్రి సూచించారు. అన్ని రంగాలపై సైబర్ నేరగాళ్ల ప్రభావం ఉందని చెప్పారు. హోంశాఖ కార్యదర్శి రవిగుప్తా, డీజీపీ జితేందర్, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్, తదితరులు పాల్గొన్నారు. లెఫ్టినెంట్ జనరల్ ఎంయూ నాయర్, ట్రాయ్ మాజీ ఛైర్మన్ ఆర్ఎస్ శర్మ ఆయా అంశాల్లో కీ నోట్‌పై మాట్లాడారు. దేశవ్యాప్తంగా 14 రాష్ట్రాలకు చెందిన పోలీసు ఉన్నతాధికారులు, సైబర్ సెక్యూరిటీ నిపుణులు, ఐటీ రంగం ప్రతినిధులు, బీఎఫ్ఎసఐ, టెలికాం, రక్షణ మరియు ప్రజా విధాన సంస్థలు, ప్రపంచ టెక్ కంపెనీలు, స్టార్ట్‌పల నుంచి ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

**బ్రెజిల్‌తో తెలంగాణ ఒప్పందం**

వైద్యం, వ్యవసాయం, ఏఐ, ఐటీ, మైనింగ్, బయోటెక్ రంగాల్లో రాష్ట్రంలోని స్టార్ట్‌పలు తమ ఆలోచనల్ని బ్రెజిల్‌లోని గోయాస్ రాష్ట్రంలోని స్టార్ట్‌పలతో పంచుకునేందుకు ఇరు రాష్ట్రాల మధ్య పరస్పర అవగాహన ఒప్పందం కుదిరింది. మంగళవారం హెచ్ఐసీసీలో జరిగిన సమావేశంలో సీఎం రేవంత్, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు సమక్షంలో ఇరు రాష్ట్రాల అధికారులు ఎంవోయూ పత్రాలు మార్చుకున్నారు. ఈ కార్యక్రమంలో టీ-హబ్ ఫౌండేషన్ సుజిత్, బ్రెజిల్‌లోని గోయాస్ స్టేట్ సైన్స్ టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ సెక్రెటరీ జోస్ ప్రెడెరికో లైరా నెట్టో పాల్గొన్నారు.

## బంద్‌కు పిలుపునిచ్చిన మావోయిస్టులు

**-తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో హై అలర్ట్**



కొత్తగూడెం ప్రగతి మైదాన్ : ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులు బంద్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ పోలీసులు మంగళవారం హై అలర్ట్ ప్రకటించారు. ఆపరేషన్ 'కగార్'కు నిరసనగా బీజాపూర్-సుక్మా-దంతెవాడ జిల్లాల బంద్‌కు మావోయిస్టులు పిలుపునిచ్చారు. దీంతో ఇరు రాష్ట్రాల పోలీసు యంత్రాంగాలు అప్రమత్తమయ్యాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల, పూసుగుప్ప, మారాయిగూడెం అటవీ ప్రాంతాల్లో భద్రతా దళాలు గాలింపు చర్యలు ముమ్మరం చేశాయి. బంద్ నేపథ్యంలో మావోయిస్టులు అలజడి సృష్టించే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. కొందరు అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

# ఆక్వాతో అభివృద్ధి

చంద్రబాబు హాజరై ప్రసంగించారు. "రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న 4 లక్షల ఎకరాల ఆక్వా సాగు 2029-30 నాటికి 10 లక్షల ఎకరాలకు పెరగాలి. అయితే కాలుష్య రహితంగా ఆక్వా సాగవ్వాలి. ప్రకృతి సేద్యం ద్వారా ఏపీ ఆక్వా ఉత్పత్తులకు ప్రపంచ వ్యాప్తంగా డిమాండ్ ఏర్పడుతుంది. ఈ విధానాన్ని అమలు చేయాలి. ఆక్వా దాణా విషయంలో తగు మార్పులు చేయాలి. ప్రతి ఆక్వా రైతూ సాగు వివరాలు రిజస్టర్ చేయించుకోవాలి. ఇష్టానుసారం చేస్తానంటే మాత్రం ప్రభుత్వం నిబంధనల ప్రకారం వ్యవహరిస్తుంది. ఆక్వాకు ప్రాధాన్యమే మా ప్రభుత్వ అభిమతం. నిబంధనల అమలుకు కూడా అంతే ప్రాధాన్యత ఇస్తాం. కాలుష్య నియంత్రణ విషయంలో కఠినంగా ఉంటాం. రాష్ట్ర స్థూల విలువ జోడింపు(జీవీఏ)లో 8.8శ్న ఆక్వా వాటాగా ఉంది. ఉత్పత్తి తక్కువున్నా వియత్నాం వాళ్లు విలువ జోడింపులో ముందున్నారు. వియత్నాం 3.9 మిలియన్ టన్నులు ఎగుమతులతో 13 బిలియన్ డాలర్లు ఆర్జిస్తుండగా, మనం 5 మిలియన్ టన్నుల ఎగుమతి చేస్తూ 3 మిలియన్ డాలర్లు మాత్రమే ఆర్జిస్తున్నాం. మనం కూడా ఆ దిశగా ప్రయాణం చేయడానికి ఈ సదస్సులు ఉపయోగపడతాయి. పంటల ఉత్పత్తితో పాటు ప్రాసెసింగ్ ఉంటేనే వ్యవసాయ ఆధార పరిశ్రమకు భవిష్యత్ ఉంటుంది. ఈ ప్రయత్నాలకు ప్రభుత్వం అన్ని రకాలా ప్రోత్సాహం అందిస్తుంది. మన ఉత్పత్తులను ప్రాసెస్ చేయడం ద్వారా మంచి ధరలు పొందవచ్చు. ప్రపంచ ఆహార అలవాట్లు మారుతున్నాయి. దానికి అనుగుణంగా రైతులు కూడా సాగులో మార్పులు చేయాలి. ఆహార పదార్థాల సర్టిఫికేషన్, ట్రేసబులిటీ అనేది రానున్న రోజుల్లో ప్రాధాన్య అంశంగా మారిపోతుంది. రానున్న రోజుల్లో దక్కే అవకాశాలను గుర్తించి, అందుకు అనుగుణంగా ఇప్పటి నుంచే పని చేస్తే మంచి ఫలితాలు వస్తాయి" సీఎం చెప్పారు.

## ఢిల్లీ సీఎంపై సస్పెన్స్‌కు నేటితో తెర




న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18 : ఢిల్లీ ముఖ్యమంత్రి పదవిని ఎవరు అధిష్ఠిస్తారన్న సస్పెన్స్‌కు బుధవారంతో తెరపడనుంది. బీజేపీ శాసన సభాపక్షం బుధవారం తమ నేతను ఎంపిక చేసుకోనుంది. దీంతో ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరన్న విషయం వెల్లడి కానుంది. కాగా, గురువారం ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార ఉత్సవానికి అధికారులు చకచకా ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు, ఇతర ప్రముఖుల సమక్షంలో జరిగే ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి సహా మంత్రివర్గ మంతా ప్రమాణ స్వీకారం చేస్తుందని అధికార వర్గాలు తెలిపాయి.

# ఫోర్త్ సిటీ.. ఓ రియల్ డ్రామా

కొడంగల్‌కు వలస వెళ్లిన రేవంత్‌రెడ్డి అక్కడ ఎవరికీ న్యాయం చేయలేదని, సొంత నియోజకవర్గం అయిన కల్వకుర్తి, అచ్చంపేటలకు ఏ ఒక్క పని చేయలేదని ఎద్దేవా చేశారు. రేవంత్‌రెడ్డి అత్తగారి ఊరు కల్వకుర్తిలో ఉన్న ఆడబిడ్డలకు రూ. 2500 ఇవ్వలేదు, తులం బంగారం ఇవ్వడం కాదా మెడలో పుస్తెల తాడు కూడా పట్టుకొని పోతాడంటూ కేటీఆర్ ఘాటుగా విమర్శించారు. ప్రభుత్వానికి ఇంటికి పం పించే ఉపాయం లేదా అని అన్ని వర్గాల ప్రజలు అడుగుతున్నారని అన్నారు. ముఖ్యమంత్రిని తిట్టని తిట్లు ప్రజలు తిడుతున్నారని తెలిపారు. ఫోర్త్ సిటీ, ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ పేర్లతో కాంగ్రెస్ డ్రామాలు చేస్తుందని మండిపడ్డారు. వెల్దండలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబానికే 500 ఎకరాల భూమి ఉందని, ఎన్నికలు అయ్యాక 1000 ఎకరాలు కొనుగోలు చేశారని ఆయన ఆరోపించారు. తన భూముల రేట్లు పెంచుకోవడానికే ఫోర్త్ సిటీ అంటున్నారని, రేవంత్‌రెడ్డికి రాష్ట్రం అవసరం లేదని రియల్‌ఎస్టేట్ మాత్రమే ఉంటే చాలని విమర్శించారు. రేవంత్‌రెడ్డి 36 సార్లు ఢిల్లీకి పోయిండు కాని రాష్ట్రానికి 30 పైసలు కూడా తేలేదని ఆరోపించారు.

కాంగ్రెస్ 14నెలల కాలంలో 430 రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, గురుకులాలు నిర్వీర్యమయ్యాయని, గురుకులాల్లో వసతులు లేక 56 మంది బిడ్డలు చనిపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ 10 ఏళ్ల పాలనలో అన్ని వర్గాలను ఆదుకున్నాడని రైతుబంధు పథకంతో రూ. 73 వేల కోట్లు రైతుల ఖాతాలో వేసాడని గుర్తు చేశారు. ఆ రైతుధర్నాలో మాజీ మంత్రులు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, సబిత ఇంద్రారెడ్డి, ఎమ్మెల్సీలు సురబి వాణిదేవి, నవీన్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గుర్కా జైపాల్‌యాదవ్, గువ్వల బాలరాజ్, మర్రి జనార్ధన్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, అంజయ్య యాదవ్, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, డిసిసిబీ డైరెక్టర్ గంపా వెంకటేష్ గుప్తా, మాజీ జెడ్పీటీసీలు జర్పుల దశరథ్ నాయక్, నేనావత్ అనురాధ పత్యానాయక్, కల్వకుర్తి మున్సిపల్ మాజీ చైర్మన్ ఎడ్మ సత్యం తదితరులున్నారు.

## సివిల్స్ ప్రిలిమ్స్ దరఖాస్తు గడువు పొడిగింపు

**-ఈ నెల 21 చివరి తేదీ : యూపీఎస్సీ**

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18 : ఈ ఏడాది నిర్వహిస్తున్న సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష దరఖాస్తు గడువును యూపీఎస్సీ (యునియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్) మరోసారి పొడిగించింది. ఫిబ్రవరి 21 సాయంత్రం 6 గంటల వరకు గడువు పొడిగించినట్టు యూపీఎస్సీ వెబ్‌సైట్ తాజాగా పేర్కొన్నది. ఈ నెల 22 నుంచి 28 వరకు అభ్యర్థులు తమ దరఖాస్తుల్లో తప్పొప్పులను దిద్దుకోవచ్చునని తెలిపింది. ఈ ఏడాది సివిల్స్ ప్రిలిమినరీ పరీక్షలు మే 25న నిర్వహిస్తున్నారు. తొలుత దరఖాస్తు గడువు ఫిబ్రవరి 11 కాగా, ఈ నెల 18కు గడువు మార్చారు. తాజాగా మరోసారి గడువు పొడిగించారు.

# ఎపి అక్రమాలను అడ్డుకోండి

తెలంగాణకు హక్కుగా ఉన్న వాటాను కాపాడటానికి కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్ కేసును త్వరగా పరిష్కరించాలన్నారు.

రాష్ట్రంలోని అన్ని ప్రధాన, చిన్న నీటిపారుదల ప్రాజెక్టుల పూడికతీత ఖర్చులను కేంద్రమే భరించాలని మంత్రి కోరారు. ఇతర రాష్ట్రాల్లో ఇలాంటి ప్రాజెక్టులకు అందించే మద్దతుకు అనుగుణంగా మేడిగడ్డ ప్రాజెక్టుపై జాతీయ ఆనకట్ట భద్రతా అథారిటీ విచారణను కూడా త్వరగా పూర్తి చేయాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం కేంద్ర చట్రం ప్రకారం ప్రధాన, మధ్య తరహా నీటిపారుదల ప్రాజెక్టులలో పూడికతీత ప్రయత్నాలను ప్రారంభించిందని, ఈ చొరవలకు కేంద్రం నుండి ఆర్థిక సహాయం కోరిందన్నారు. మేడిగడ్డ ప్రాజెక్టుపై దర్యాప్తు గురించి, విచారణ చాలా నెలలుగా పెండింగ్‌లో ఉందని, త్వరితగతిన పూర్తయ్యేలా జల్ శక్తి మంత్రిత్వ శాఖ జోక్యం చేసుకోవాలన్నారు. హైదరాబాద్ ద్వారా 55 కి.మీ నదిని కవర్ చేసే తెలంగాణ ప్రతిష్టాత్మకమైన మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్‌ను హైలైట్ చేస్తూ గంగా, యమునా పునరుజ్జీవన ప్రాజెక్టులకు అందించిన సహాయం మాదిరిగానే పూర్తి ఆర్థిక సహాయం అందించాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి కేంద్రాన్ని కోరారు.

హైదరాబాద్‌కు స్థిరమైన నీటి నిర్వహణను నిర్ధారించడంతో పాటు నదీ పర్యావరణాన్ని పునరుద్ధరించడం, మురుగునీటి నిర్వహణను మెరుగుపరచడం, పట్టణ మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం ఈ చొరవ లక్ష్యమని అన్నారు. మూసీ నది వెంబడి ట్రంక్ , ఇంటర్‌సెప్టర్ మురుగునీటి నెట్‌వర్క్‌ల ఏర్పాటుకు రూ. 4,000 కోట్లు, గోదావరి నదిని ఉస్మాన్ సాగర్ హిమాయత్ సాగర్ జలాశయాలతో అనుసంధానించడానికి అదనంగా రూ. 6,000 కోట్లు ఇవ్వాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు. ఈ అనుసంధానం హైదరాబాద్ తాగునీటి సరఫరాను సురక్షితం చేస్తుందని, అలాగే మూసీ నది పునరుజ్జీవనాన్ని కూడా నిర్ధారిస్తుందన్నారు. పాలమూరు -రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం, సమ్మక్క-సారక్క ప్రాజెక్ట్, సీతారామ సాగర్ ప్రాజెక్టులకు నీటి కేటాయింపులను వేగవంతం చేయాలని, తెలంగాణలో కొనసాగుతున్న నీటిపారుదల ప్రాజెక్టులకు తక్కువ ఖర్చుతో కూడిన, దీర్ఘకాలిక నిధులను అందించాలని ఆయన డిమాండ్ చేశారు. 'ఇండియా ఏ 2047 %-% ఎ వాటర్ సెక్యూర్ నేషన్' అనే థీమ్‌తో జరిగిన అఖిల భారత జల మంత్రుల సమావేశం దీర్ఘకాలిక నీటి భద్రతా వ్యూహాలపై దృష్టి సారించింది. తెలంగాణ డిమాండ్లు కృష్ణా నది నీటి కేటాయింపు, కీలకమైన నీటిపారుదల ప్రాజెక్టులకు నిధులు మూసీ నది పునరుద్ధరణకు సంబంధించిన అంశాలను మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రస్తావించారు.

## అర్ధరాత్రి సీఈసీ నియామకం సుప్రీం ఉత్తర్వుల ఉల్లంఘనే!

**-ఎంపిక ప్రక్రియపై సుప్రీంలో విచారణ ఉండగా ఇలా చేస్తారా: రాహుల్**

కొత్త ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ)గా జ్ఞానేశ్‌కుమార్‌ను నియమించాలని అర్ధరాత్రి నిర్ణయించడం ద్వారా ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అగౌరవంగా, అమర్యాదకరంగా వ్యవహరించారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. సుప్రీంకోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించారని అన్నారు. అసలీ ఎంపిక ప్రక్రియనే సవాల్ చేస్తూ దాఖలుచేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టులో బుధవారం విచారణ జరుగనుండగా.. సోమవారం రాత్రి పొద్దుపోయాక హడావుడిగా నిర్ణయం తీసుకోవడం ఏమిటని మంగళవారం 'ఎక్స్'లో ప్రశ్నించారు. సీఈసీ, ఎన్నికల కమిషనర్ల నియామకాన్ని ప్రధాని, విపక్ష నేత, సీజేఐలతో కూడిన కమిటీ చేపట్టాలని ఆదేశిస్తూ 2023 మార్చి 2న రాజ్యాంగ ధర్మాసనం తీర్పు ఇచ్చిందన్నారు. 'దురదృష్టవశాత్తూ.. ఎంపిక కమిటీ నుంచి సీజేఐని తప్పించి.. ఆ స్థానంలో ప్రధాని నియమించే కేబినెట్ మంత్రిని చేర్చుతూ కేంద్ర ప్రభుత్వం 2023 ఆగస్టులో చట్టం తెచ్చింది. ఇది సుప్రీంకోర్టు ఉత్తర్వులను దారుణంగా ఉల్లంఘించడమే. సుప్రీంకోర్టు విచారణ పూర్తయ్యేదాకా కొత్త సీఈసీ ఎంపికను వాయిదా వేయాలన్నది కాంగ్రెస్ పార్టీ నిశ్చిత వైఖరి. కమిటీ సమావేశంలో ప్రధానికి, హోం మంత్రికి నా అసమ్మతి తెలియజేశాను. ఓ పక్క ఎంపిక కమిటీ కూర్పునే సుప్రీంకోర్టులో సవాల్ చేసినప్పుడు.. మరో 48 గంటల్లో కోర్టు ముందు విచారణకు రానున్నప్పుడు అర్ధరాత్రి కొత్త సీఈసీని ఎంపిక చేశారు' అని రాహుల్ ఆక్షేపించారు. ప్రజాస్వామ్యం, ఎన్నికల కమిషన్ వ్యవహారాల్లో కార్యనిర్వాహక విభాగం జోక్యం చేసుకోరాదని హెచ్చరిస్తూ 1949 జూన్‌లో రాజ్యాంగ సభలో అంబేద్కర్ చేసిన ప్రసంగాన్ని రాహుల్ ప్రస్తావించారు. అయితే, సుప్రీం కోర్టు తీర్పునకు రాహుల్ వక్రభాష్యం చెబుతున్నారని ఆ పార్టీ ఐటీ విభాగం ఇన్‌చార్జి మాలవీయ విమర్శించారు. సుప్రీం తీర్పునకు ముందు సీఈసీ, కమిషనర్లను ప్రధాని సిఫారసు మేరకే రాష్ట్రపతి నియమించేవారని గుర్తుచేశారు. కాంగ్రెస్ ఏలుబడిలో ఎన్నికల కమిషనర్లను ఎలా నియమించారో రాహుల్ మరచిపోయారా అని 'ఎక్స్'లో నిలదీశారు.

**నేడు సుప్రీంకోర్టులో విచారణ**

సీఈసీ, ఎన్నికల కమిషనర్లను 2023నాటి చట్టం ప్రకారం నియమించడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై ప్రాధాన్య ప్రాతిపదికన బుధవారం విచారణ జరుపుతామని సుప్రీంకోర్టు వెల్లడించింది. రాజ్యాంగ ధర్మాసనం తీర్పును ఉల్లంఘించి.. ఎంపిక కమిటీ నుంచి సీజేఐని తప్పిస్తూ తీసుకొచ్చిన చట్టం కింద కేంద్రం సోమవారం సీఈసీ, ఎన్నికల కమిషనర్‌ను నియమించడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని ప్రజాస్వామిక సంస్కరణల సంఘం (ఏడీఆర్) తరఫు సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ మంగళవారం కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.

**370 రద్దు వెనుక జ్ఞానేశ్‌కుమార్**

నూతన ఎన్నికల ప్రధాన కమిషనర్(సీఈసీ)గా నియమితులైన జ్ఞానేశ్‌కుమార్.. మోదీ ప్రభుత్వం తీసుకున్న పలు నిర్ణయాల్లో, వాటి అమల్లో కీలక భూమిక పోషించారు. జమ్మూకశ్మీరుకు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే 370 అధికరణ రద్దు, ఆ రాష్ట్రాన్ని జమ్మూకశ్మీరు, లద్ధాఖ్ అనే కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజిస్తూ తీసుకొచ్చిన చట్టాలకు రూపకల్పన చేసింది ఆయనే. అంతేకాదు.. అయోధ్యలో రామాలయ నిర్మాణం చేపట్టిన రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు ఏర్పాటులోనూ ఆయన కీలక పాత్ర పోషించారు. 2018-21 నడుమ కేంద్ర హోం శాఖలో ఆయన అదనపు కార్యదర్శిగా పనిచేశారు. 2019లో 370 అధికరణ రద్దు, జమ్మూకశ్మీరు పునర్విభజన జరిగాయి. ఆ పునర్విభజన బిల్లును తయారుచేసే బాధ్యతను మోదీ ప్రభుత్వం జ్ఞానేశ్‌కుమార్‌కు అప్పగించింది. ప్రభుత్వం అతి రహస్యంగా తీసుకొచ్చిన బిల్లుల్లో ఇదొకటి. ఈయన కేరళ కేడర్‌కు చెందిన 1988 బ్యాచ్ ఐఏఎస్ అధికారి. గతేడాది జనవరి 31న పదవీవిరమణ చేశారు. అదే మార్చిలో ఎన్నికల కమిషనర్‌గా నియమితులయ్యారు. ఇప్పుడు సీఈసీగా 2029 జనవరి 26 వరకు బాధ్యతలు నిర్వహించనున్నారు. కాగా, ప్రస్తుత సీఈసీ రాజీవ్ తన పదవికి మంగళవారం రాజీనామా చేశారు.

# వైభవంగా రామచంద్ర అమ్మవారి పండుగ మహోత్సవం

**-నూతన వస్త్రాలు సమర్పించిన గంట్ల దంపతులు**



దళాయిపాలెం,పరవాడ,ఫిబ్రవరి 18 (ప్రజాక్షేత్రం):
పరవాడ మండలం, వాడ చీపురుపల్లి పంచాయతీ, దళాయిపాలెం గ్రామంలో కొలువున్న శ్రీ రామచంద్ర అమ్మవారి పండుగ మహోత్సవం మంగళవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రతి యేట సాంప్రదాయ బద్ధంగా నిర్వహించే ఈ పండుగ మహోత్సవాన్ని ఈ ఏడాది కూడా ఆలయ నిర్వహణ కమిటీ అత్యంత ఘనంగా జరిపించింది. తెల్లవారుజామున అమ్మవారిని సుప్రభాత సేవతో మేలు కొలిపి ,ఆరాధన గావించారు అనంతరం వేలాది మంది భక్తులకు అమ్మవారి దర్శన భాగ్యం కల్పించారు. సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు దంపతులు అమ్మవారిని దర్శించుకున్నారు. తొలుత నూతన వస్త్రాలు సమర్పించి పసుపు కుంకుమలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ కోరిన కోర్కెలు తీర్చే కల్ప వల్లిగా రామ చంద్ర అమ్మవారు విరాజిల్లు తున్నారన్నారు .ప్రతి ఏటా తాము అమ్మవారిని దర్శించుకోవడం ఆనవాయతీగా వస్తుంది అన్నారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయం నభారీ విద్యుత్ దీపాలతో విశేషంగా అలంకరించారు..

# తీరనున్న త్రాగు నీటి కష్టాలు.

**-నూతన బోరింగ్ ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మహేందర్ రెడ్డి**
**-హర్షం వ్యక్తం చేస్తున్న కాలనీవాసులు, గ్రామ ప్రజలకు.**


ప్రజాక్షేత్రం
18 Feb 2025 - Page 3

మాకు నీళ్ల ఇబ్బందులు తీర్చండి

బషీరాబాద్ ఫిబ్రవరి 18 (ప్రజాక్షేత్రం):
సోమవారం ప్రజాక్షేత్రం దినపత్రికలో "మాకు నీటి ఇబ్బందులు తీర్చండి" అనే శీర్షికతో ప్రచురించిన కథనానికి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మహేందర్ రెడ్డి స్పందించి కాలనీ వాసులకు బోర్వెల్ తెప్పించి కొత్త బోర్ వెయ్యడం జరిగింది. దీంతో కాలనీవాసులకు తాగునీటి కష్టాలు తీరనున్నట్లు మహేందర్ రెడ్డి వెల్లడించారు. ఈ క్రమంలో ఎన్నో రోజులుగా త్రాగునీటి కష్టాలు ఎదుర్కొంటున్న మాకు ఆపద్బాం ధవుడులా ముందుకు వచ్చి కొత్త బోరు వేయించిన మహేందర్ కు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు.



# ఆదర్శ పాఠశాలలో అడ్మిషన్లు ప్రారంభం..!



బంటారం ఫిబ్రవరి 18(ప్రజాక్షేత్రం):
బంటారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో, 2025-26 విద్యా సంవత్సరానికి గాను అడ్మిషన్లు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ బ్యూలా తెలిపారు. 6వ తరగతికి కొత్త అడ్మిషన్స్ తో పాటు 7వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం ఆన్లైన్లో ఈ నెల 28లోగా దరఖాస్తు చేసుకోవాలని వారు సూచించారు. ఏప్రిల్ 13న ఎంట్రెన్స్ పరీక్ష ఉంటుందని తెలిపారు. పరీక్ష ఫీజు ఓసీలకు రూ.200లు, ఇతరులకు రూ.125లు ఉంటుందని స్పష్టం చేశారు.

# ఒలంపియాడ్ లో సత్తా చాటిన 'డఫోడిల్స్' విద్యార్థులు

**-పాఠశాల స్థాయి నుంచే ఒలంపియాడ్ విద్య పై దృష్టి పెట్టాలి**
**-డఫోడిల్స్ సి.బి.ఎస్.ఈ పాఠశాల కరస్పాండెంట్ చింతల నరెందర్...**

నర్సంపేట,ఫిబ్రవరి 18(ప్రజాక్షేత్రం):
ప్రస్తుత పోటీ ప్రపంచంలో జాతీయ స్థాయిలో ఇంజినీరింగ్, మెడికల్ సీటు సాధించడం కష్టతరంగా మారింది.పాఠశాల స్థాయి నుంచే ఉత్తమ ఒలంపియాడ్ విద్య పై దృష్టి పెడితే నేటి కాలంలో సీటు సాధించడం సులభమవుతుందని డఫోడిల్స్ సి.బి.ఎస్.ఈ పాఠశాల కరస్పాండెంట్ చింతల నరెందర్ అన్నారు. నర్సంపేట పట్టణానికి చెందిన డఫోడిల్స్ సి.బి.యస్.సి పాఠశాల విద్యార్థులు శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఒలంపియాడ్ పరీక్షా ఫలితాల్లో రాష్ట్ర,జిల్లా స్థాయిలో సత్తా చాటిన సందర్భంగా విద్యార్థులుకు ప్రత్యేక అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతల నరెందర్ మాట్లాడుతూ.. విద్యార్థులు రాబోయే పరీక్షల్లో కూడా కష్టపడి చదివి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ముఖ్యంగా పాఠశాలలో చెప్పిన పాఠాలే కుకుండా, తల్లిదండ్రులు తమ పిల్లలను ఇంటి వద్ద కూడా నిరంతరం చదువుపై దృష్టి సారించేలా చూడాలని ముఖ్యంగా ఇలాంటి పోటీ పరీక్షలు విద్యార్థుల్లోని దాగి ఉన్న సృజానాత్మకతను వెలికి తీసేందుకు ఎంతగానో ఉపయోగపడుతోందని పేర్కొన్నారు.



తమ పాఠశాలకు వచ్చే ప్రతి విద్యార్థిని తమ ఉపాధ్యాయులు నిరంతరం పర్యవేక్షిస్తూనే ఉంటారని, వారి అభ్యున్నతికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారని తెలిపారు. విద్యార్థులకు సిలబస్‌లో ఉన్న పాఠాలే కాకుండా, ప్రత్యేక పాఠ్యాంశాలను కూడా జోడించి బోధిస్తున్నామని అన్నారు. అనంతరం పాఠశాల యాజమాన్యనికి విద్యార్థులను ప్రముఖులా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో పాఠశాల సెక్రటరీ సాయి కీర్తన రోహిత్ , ప్రధానో పాధ్యాయులు అజీముద్దీన్, ఉప ప్రధానో పాధ్యాయులు సి. హెచ్ రీటా, శశికల,హెచ్. ఆర్. డి విజయలక్ష్మి, అనూష ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేసిన బిజెపి సిఎన్ రెడ్డి



వలిగొండ,ఫిబ్రవరి 18 (ప్రజాక్షేత్రం):
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని అరూరు గ్రామ వాసి అయిన నిమ్మల రవి సోదరుడు,నిమ్మల శేఖర్ మనస్థాపం చెంది మృతి చెందాడు.ఈ సందర్భంగా బిజెపి నాయకులు సీఎం రెడ్డి పార్థివ దేహాన్ని సందర్శించి, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ,వారి కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో నిమ్మల రవి,నిమ్మల బిక్షం, బండి రవి,అరూరు బిజెపి గ్రామ శాఖ అధ్యక్షుడు ఆవుల బిక్షపతి,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నోవాటెల్ వద్ద సంఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

**-కేజీహెచ్ లో చికిత్స పొందుతున్న రవికుమార్ ను పరామర్శ**
**-బాధిత కుటుంబానికి రూ.10 వేలు అందజేసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్**
**-మెరుగైన చికిత్స అందజేయాలని సంబంధిత అధికారులకు తెలిపిన ఎమ్మెల్యే**



విశాఖ,దక్షిణం,ఫిబ్రవరి 18(ప్రజాక్షేత్రం):
నోవాటేల్ డౌన్ వద్ద లారీ బ్రేక్ ఫెయిలై అదుపు తప్పి ప్రమాదానికి గురైంది.ఈ ఘటన నేపథ్యంలో దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ హుటాహుటీన సంఘటన స్థలానికి చేరుకొని,ఘటన కు గల కారణాలను సంబంధిత అధికారులుకు అడిగి తెలుసుకున్నారు.ఇలాంటి ఘటనలు మరలా జరగకుండా కాకుండా చూడాలని అధికారులకు తెలిపారు. అనంతరం లారీ ప్రమాద ఘటన లో దక్షిణ నియోజకవర్గం దిగువ రెల్లివీధి శబరి నగర్ కు చెందిన తుపాకుల వెంకట రవి కుమార్ ని కేజీహెచ్ లో చికిత్స పొందుతున్న నేపథ్యంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ స్వయంగా వెళ్లి పరామర్శించారు.రవి కుమార్ ఆరోగ్య పరిస్థితి పై కేజీహెచ్ సూపర్డెంట్ శ్రీ శివానందని, సంబంధింత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రూ.10 వేలు రవికుమార్ కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నేతలు, డాక్టర్లు పాల్గొన్నారు.

# యాదవుల కుల ఆరాధ్యదైవం శ్రీ లింగమంతుల స్వామి

**-లక్షలాదిగా తరలివచ్చి పెద్దగట్టు జాతరను విజయవంతం చేయాలి**
**-తెలంగాణ యాదవ సంఘం వ్యవస్థాపక జిల్లా ప్రధాన కార్యదర్శి పరిటాల లింగరాజు యాదవ్**

ఖమ్మం,ఫిబ్రవరి 18 (ప్రజాక్షేత్రం):
యాదవుల కుల ఆరాధ్య దైవమైన శ్రీ లింగమంతుల స్వామి పెద్దగట్టు జాతరను భక్తి శ్రద్ధలతో విజయవంతం చేసేందుకు యాదవులు కుటుంబ సమేతంగా లక్షలాదిగా తరలిరావాలని "తెలంగాణ యాదవ సంఘం" వ్యవస్థాపక జిల్లా ప్రధాన కార్యదర్శి పరిటాల లింగరాజు యాదవ్ పిలుపునిచ్చారు. ఖమ్మంలో సోమవారం రాత్రి జరిగిన యాదవుల అత్యవసర సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు.సూర్యాపేట జిల్లా కేంద్రానికి సమీపంలోని దురాజ్ పల్లిలో మరో కుంభమేళాను తలపించేలా,తెలంగాణ రాష్ట్రంలో రెండో అతిపెద్ద జాతరగా పేరొందిన శ్రీ లింగమంతుల పెద్దగట్టు జాతర తెలంగాణ యాదవ సంఘాల ఆధ్వర్యంలో యాదవుల పవిత్ర దైవమైన శ్రీ లింగమంతుల స్వామి (పెద్దగట్టు) జాతరను విజయవంతం చేసేందుకు ఖమ్మం జిల్లాలోని యాదవులు కుటుంబ సమేతంగా పాల్గొని స్వామివారి జాతరను విజయవంతం చేయాలని తెలంగాణ యాదవ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు చింతల ఉపేందర్ యాదవ్, జిల్లా వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి పరిటాల లింగరాజు యాదవ్ లు పిలుపునిచ్చారు. యాదవుల పవిత్ర దైవమైన శ్రీ లింగమంతుల స్వామి(పెద్దగట్టు) జాతరను యాదవులు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తారని తెలిపారు. రెండు సంవత్సరాల కొకసారి జరిగే ఈ జాతర ఫిబ్రవరి 16 వ తేది నుండి 20వ తేది వరకు ఐదు



రోజులపాటు ఘనంగా జరుగుతుందన్నారు. తెలంగాణలో పెద్దగట్టు జాతరకు సుమారు 20 లక్షల మంది పాల్గొంటారని, లక్షలాదిమంది యాదవులు మేకపోతుల బలిదానంతో ప్రత్యేక పూజలను ఘనంగా నిర్వహిస్తారని తెలిపారు.ఈ జాతరను అనాది నుండి యాదవులు. వంశపారపర్యంగా క్రమం తప్పకుండా జరుపుకుంటామని తెలిపారు. పెద్దగట్టు జాతరలో శ్రీ లింగమంతుల స్వామి వారిని కొలుచుకుంటే అనుకున్న కోరికలు తీరుతాయని యాదవుల ప్రధాన విశ్వాసం అన్నారు.ఎంతోమంది యాదవులు,ఇతర ప్రజలు అటువంటి అనుభూతి పొందారని వారు పేర్కొన్నారు. ఈ జాతరకు కుటుంబ సమేతంగా పిల్లలతో వస్తున్న యాదవులకు, ఇతర ప్రజలకు త్రాగునీరు,విద్యుత్, అత్యవసర వైద్య సదుపాయాలు కల్పించి, భద్రత,ట్రాఫిక్ అంతరాయం లేకుండా,ఎటువంటి అవాంఛనీయ,అసాంఘిక సంఘటనలు జరగకుండా పోలీస్ అధికారులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# అనకాపల్లి జిల్లా వ్యాప్తంగా ఘనంగా సి.ఎం రమేష్ జన్మదిన వేడుకలు



అనకాపల్లి,ఫిబ్రవరి 18 (ప్రజాక్షేత్రం):
రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం రమేష్ పుట్టినరోజు సందర్భంగా ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, ప్రముఖులు, అనకాపల్లి జిల్లా నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున అనేక సేవా కార్యక్రమాలు,బ్లడ్ క్యాంపులు, పేదలకు మెడికల్ క్యాంపులు మరియు ప్రముఖ దేవాలయాలలో ప్రత్యేక పూజలు ,మొక్కలు నాటడం, అనాధ శరణలయం లో పిల్లలకు పుస్తకాలు, భారీ ఎత్తున అన్నదానం కార్యక్రమాలు, ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు పండ్లు పంపిణి కార్యక్రమం మరియు ఏడు నియోజకవర్గాల ముఖ్య కేంద్రల్లో కేక్ కటింగ్ వంటి అనేక కార్యక్రమలు ద్వారా భారీ ఎత్తున నిర్వహించి ప్రత్యేకంగా అభిమాన నాయకుడుకు జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. మరోవైపు అనకాపల్లి ఎం.పీ క్యాంపు కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ ఎమ్మెల్సీ బుద్ధ వెంకన్న స్థానిక నేతలుతో కలసి కేక్ కట్ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బీజేవైఎం జిల్లా అధ్యక్షులు గేదెల స్వరూప్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు మరియు బ్లడ్ బ్యాంక్ క్యాంప్ ను ఏర్పాటు చేసి అనంతరం 60 కేజీల భారీ కేక ను బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, గవర్నర్ కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర తెలుగుదేశం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ మరియు కూటమి నాయకులు భారీ కేక్ను కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేస్తు సి.ఎం రమేష్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ భారీ ఎత్తున నినాదలు చేశారు.అనకాపల్లి జిల్లా కూటమి నాయకులు ఆధ్వర్యంలో పలు అనాధ ఆశ్రమంలో జరిగిన వేడుకలలో సి.ఎం రమేష్ సోదరులు భాగ్యవర్ధన్ ముఖ్య అతిధిగా పాల్గొని పలువురు చిన్నారులకు మిఠాయులు తినిపించారు అనంతరం పలు చోట్ల జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఐజ పట్టణం లోని శ్రీ శ్రీ శ్రీ తిక్క వీరేశ్వర స్వామి దర్శించికున్న ఎఐసిసి కార్యదర్శి,ఛత్తిస్ ఘడ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంచార్జ్,అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్



ఐజ,ఫిబ్రవరి 18(ప్రజాక్షేత్రం):
అలంపూర్ నియోజకవర్గం, అయిజ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ శ్రీ శ్రీ తిక్క వీరేశ్వర స్వామి జాతర సందర్భంగా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు స్వామి వారిని దర్శించి తీర్థ ప్రసాదాలను స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ %ూ:ూ% సంపత్ కుమార్ మాట్లాడుతూ... ఐజ పట్టణ %ూ% మండల ప్రజలు ఆ స్వామి వారి కృపతో సుభిక్షంగా వుండాలని ఆకాంక్షించారు. వీరికి ఆలయ ప్రధాన అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు అందజేశారు.ఈ కార్యక్రమంలో, ఆలయ కమిటీ సభ్యులు,ఐజ పట్టణ %ూ% మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# కులాలకు అతీతంగా హిందూ ధర్మ రక్షకులకు అండగా ఉంటాం : టి ఎస్ సి వి రాష్ట్ర అధ్యక్షుడు నర్రి స్వామి

నారాయణపురం,ఫిబ్రవరి 18(ప్రజాక్షేత్రం):
మునుగోడు నియోజకవర్గం పర్యటనలో భాగంగా సంస్థ నారాయణపురం లోని శ్రీశ్రీశ్రీ అన్నపూర్ణేశ్వరి ఆశ్రమం లో ఆధ్యాత్మిక గురువు రామకృష్ణ పరమహంస జన్మదినాన్ని పురస్కరించుకొని శ్రీశ్రీశ్రీ అన్నపూర్ణేశ్వర ఆశ్రమ పీఠాధిపతులు శ్రీ శ్రీ శంకరానంద స్వామి వారి అధ్యక్షతన భారతదేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన వివిధ పీఠాలకు చెందిన స్వామీజీల సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు, లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చౌటుప్పల్ కోర్టు బార్ అసోసియేషన్ లైబ్రరీ కార్యదర్శి మునుగోడు నియోజకవర్గ కంటెస్టెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి పాల్గొని మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న స్వామీజీలకు,సన్యాసులకు, పీఠాధిపతులకు, మఠాధిపతులకు న్యాయపరమైనటువంటి సలహాలు అందజేస్తూ సామాజికంగా ప్రజలను ఉత్తేజపరుస్తూ హిందూధర్మ రక్షణకు పాటుపడుతున్నటువంటి వ్యక్తులందరికీ అండగా ఉంటాం అని తెలియజేశారు. సనాతన ధర్మం సర్వేజనా సుఖినోభవంతు అంటూ సకల జనుల యొక్క సుఖ సంతోషాలను కోరుకుంటుంది. కాబట్టి ఈ భారతదేశం పైన పుట్టిన ప్రతి ఒక్కరు ఆత్మ స్వరూపుడే కాబట్టి కులాలకు, మతాలకు అతీతంగా హిందూ ధర్మ రక్షణకు పాటుపడే వారికి అండగా ఉంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భారత దేశవ్యాప్తంగా వివిధ మఠలకు వివిధ పీఠాలకు చెందిన స్వామీజీలు శ్రీ శ్రీదయానందగిరి స్వామి,శ్రీ కైవల్య దత్త నందగిరి స్వామి, శ్రీ బ్రహ్మశ్రీ వీర ధర్మజ స్వామి, శ్రీ జయ దేవానంద స్వామీజీ పాల్గొన్నారు.



ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM
బుధవారం 19 - 02 - 2025

# క్రికెట్ రంగంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఖ్యాతిని చాటే విధంగా మీ ప్రతిభను చూపండి

**-మంత్రి పొంగులేటి కార్యాలయ ఇంఛార్జి తుంబూరు దయాకర్ రెడ్డి., డాక్టర్ పరుచూరి..**
**-ముఖ్య అతిథులకు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికిన నిర్వాహకులు మహమ్మద్, మతీన్.**



ఖమ్మం,ఫిబ్రవరి 18 (ప్రజాక్షేత్రం):
క్రీడలు మానసిక ఉల్లాసానికి,శరీర సౌష్టవానికి ఉపయోగ పడతాయని, ఆయా విభాగ క్రీడా స్థాయి గుర్తి%శీ%పు ధ్రువపత్రాలు సర్కారీ కొలువులకు కొలమానం అవుతాయని మంత్రి పొంగులేటి కార్యాలయ ఇంఛార్జి తుంబూరు దయాకర్ రెడ్డి అన్నారు.మంగళవారం ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో రాజీవ్ గాంధీ మెమోరియల్ 17 వ ట్రోఫీ టోర్నమెంట్ ను దయాకర్ రెడ్డి, ప్రముఖ వైద్యులు పరుచూరి వెంకటేశ్వరరావు,డివై ఎస్ వో. సునీల్ రెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా తుంబూరు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.. క్రీడా అభివృద్ధికోసం తమ ప్రభుత్వం పాటు పడుతుందని అన్నారు.అనంతరం ప్రముఖ వైద్యులు డాక్టర్ పరుచూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణిస్తూ వారి తల్లిదండ్రులకు తెలంగాణ రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతలు తీసుకు రావాలని, క్రీడల్లో గాయాలు కాకుండా జాగ్రత్తలు పాటిస్తూ క్రీడాస్ఫూర్తితో ఆడాలని ఆయన ఆకాంక్షించారు.. ఉదయం జరిగిన మ్యాచ్ లలో భాగంగా ముదిగొండ, ఏన్కూరు జట్ల మ్యాచ్ ను ప్రముఖ వైద్యులు డాక్టర్ పరుచూరి ప్రారంభించగా, మధ్యాహ్నం జరిగిన మ్యాచ్ తల్లాడ,జూలూరుపాడు జట్ల మ్యాచ్ ను తుంబూరు దయాకర్ రెడ్డి ప్రారంభించారు. తొలుత ముఖ్యఅతిథులకు క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు మహమ్మద్ మతీన్,జర్నలిస్ట్ జానిపాషా, సీనియర్ క్రీడాకారిణి అంజలిలు,జూనియర్ అసిస్టెంట్ నాగమణి, పుష్పగుచ్ఛ%శీ% అందజేసి స్వాగతం పలికారు. గెలుపొందిన విజేతలకు రూలింగ్ ట్రోఫీని బాబురావు జ్ఞాపకార్థంగా బహుమతులు అందజేయ బడుతుందని మతీన్ పేర్కొన్నారు. తెల%శీ%గాణ జిల్లాల క్రికెట్ అసోసియేషన్ సౌజన్యంతో జరిగే టోర్నమెంట్ కు నిర్వాహకులు మహమ్మద్ మతీన్ ను వారు ప్రత్యేకంగా అభినందించారు.ఈమేరకు నిర్వాహకులు మతీన్ ముఖ్య అతిథులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.. ఈకార్యక్రమంలో క్రీడాకారులు సురేష్,సిద్దు,నాగేశ్వరరావు, క్రిస్త ఫర్,గౌస్,యువ ఏంపైర్లు తదితరులు పాల్గొన్నారు.

**క్రీడా పోటీల వివరాలు..**
ఏన్కూరు పై ముదిగొండ గెలుపు..టాస్ గెలిచిన ఏన్కూరు టీమ్ బౌలింగ్ ఎంచుకోగా.. ముదిగొండ బ్యాట్ మన్ లు 15 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 120 పరుగులు చేశారు. బెస్ట్ బ్యాట్స్మన్ గా నిలిచిన పవన్ 43 బంతుల్లో 5 ఫోర్లు 2 సిక్సర్లతో 68 పురుగులు చేశారు.ఏన్కూరు బౌలర్ 3 ఓవర్లలో 7 పరుగులు ఇచ్చి 2 వికెట్లు తీసుకున్నారు. జూలూరు పాడుపై తల్లాడ గెలుపు.టాస్ గెలిచిన తల్లాడ టీమ్ మొదట బ్యాటింగ్ చేసి 16 ఓవర్లలో 121 పరుగులు చేశారు.. తరువాత బ్యాటింగ్ చేసిన జూలూరుపాడు టీమ్ 16 ఓవర్లలో 100 పరుగులు చేసి ఓటమిని పాలయ్యారు. 81 బంతుల్లో 136 పరుగుల ధీరుడు.కల్లూరు టిం ఖమ్మం రూరల్ జట్లు తలపడగా కల్లూరు టిం లో క్రీడాకారుడు ఎస్ కె జానిమియా (బబ్లూ) మొదటి మ్యాచ్ లో 81 బంతులలో 136 పరుగులు చేసి మ్యాచ్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

# పురపాలక సంఘం ఆధ్వర్యంలో పనులు భేష్

**-జిల్లా కలెక్టర్ దిశానిర్దేశ్యంతో పనులు మరింత వేగవంతం.**



సూర్యాపేట,ఫిబ్రవరి 18 (ప్రజాక్షేత్రం):
పెద్దగట్టు జాతర ఫిబ్రవరి 16 నుండి ప్రారంభమై 20 వరకు సాగే జాతరలో వచ్చే భక్తులు ప్రజలకు పురపాలిక ఆధ్వర్యంలో పారిశుధ్య నిర్వహణ పనులు ఎప్పటికప్పుడు భేష్ అనిపిస్తున్నాయి.భక్తులు మొక్కులు తీర్చానున్నడంతో జెట్టింగ్ మిషన్ ద్వారా రక్తపు మరకలు కనిపించకుండా శుభ్రం చేయడం జరిగింది. అదేవిధంగా పలు ప్రాంతాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడంతో ప్రజలు అధికంగా త్రాగునీటిని వినియోగించుకొని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అదేవిదంగా జాతరకు వచ్చే భక్తులు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పారిశుధ్య కార్మికులను నిర్దేశించిన ప్రాంతాలలో ఉంచి ఎప్పడికప్పుడు పాటిశుధ్య పనులు చేపడుతున్నారు. జిల్లా కలెక్టర్ దిశనిర్దేశ్యంతో దురాజ్ పల్లి జంక్షన్ నుండి గుడి చుట్టూ 8 జోన్లు ఏర్పాటు చేయడంతో పనులు మరింత వేగవంతంగా సాగుతున్నాయి. జాతరలో జోన్ల వారీగా కేటాయించి పారిశుద్ధ్య పనులు చేయుటకు మూడు షిఫ్టుల వారీగాసిబ్బందికి డ్యూటీ లు కేటాయించారు . షిఫ్ట్ ఒక్కంటికి 130 మంది పారిశుద్ధ్య కార్మికులను, 48 బాక్స్ మొబైల్ టాయిలెట్స్ క్లినింగ్ కు షిఫ్ట్ కు 16 మంది స్కా వెంజర్లు,7 పర్మినెంట్ టాయిలెట్లు క్లినింగ్ కు 14 మంది స్కావెంజర్లు నియమించారు.వీరితో పనులు చేయించుటకు గాను 12 మంది జవాన్లు,24 మంది సూపర్ వైజర్లు.24 మంది జోనల్ ఆఫీసర్లు ముగ్గురు శానిటరీ ఇన్స్పెక్టర్లు, మరుగుదొడ్ల క్లినింగ్ పనులు పర్యవేక్షణ చేయుటకు ముగ్గురు ని నియమించారు. జాతరలో చెత్త డంపింగ్ చేయుటకు గాను షిఫ్టుకు 4 ట్రాక్టర్లను ఏర్పాటు చేసి భక్తులు,ప్రజల మన్ననలు పొందుతున్నారు.

# కన్నుల పండుగగా జరిగిన చంద్రపట్నం కార్యక్రమం

**-కోరిన కోరికలు తీర్చే శ్రీ లింగమంతుల స్వామి జాతరకి పోటెత్తిన భక్తులు.**



చివ్వేంల,ఫిబ్రవరి 18 (ప్రజాక్షేత్రం):
శ్రీ శ్రీ శ్రీ లింగమంతుల స్వామి పెద్దగట్టు జాతరలో భాగంగా మూడవరోజైన మంగళవారం చంద్రపట్నం కార్యక్రమం కన్నుల పండుగగా కొనసాగింది.పసుపు కుంకుమ లతో అలంకరించి పంచవర్ణములతో వేసిన చంద్రపట్నం పై దక్షిణం దిక్కున లింగమంతుల స్వామి వారిని, ఉత్తరం దిక్కున మాణిక్యమ్మ దేవి ని కూర్చోబెట్టి కళ్యాణం జరిగే కార్యక్రమంలో భాగంగా యాదవ పూజర్లు శ్రీ లింగమంతుల స్వామి కళ్యాణం కథను,శ్రీ కృష్ణుడి చరిత్ర పై పాటలు పాడుకుంటూ ఎంతో వైభవంగా జరిగిన కార్యక్రమాన్ని భక్తులు ఎంతో ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా యాదవ పూజార్లతో కలిసి దేవాలయ కమిటీ చైర్మన్ పోలేబోయిన నర్సయ్య యాదవ్ మాట్లాడుతూ చంద్రుడు ఆకాశం లో నిండుగా ప్రకాశించే పౌర్ణమి రోజు అంటే శ్రీ లింగమంతుల స్వామి వారికి ఇష్టమైన రోజు కాబట్టి ప్రతి పౌర్ణమి కి భక్తులు ఇక్కడికి వచ్చి స్నానం చేసి తడిబట్టలతో దర్శనం చేసుకొని నిద్రిస్తే కోరిన కోరికలు తీరుస్తాడని భక్తుల నమ్మకం.చాలా సంవత్సరాలనుండి ప్రతి రెండేళ్లకి ఒక్కసారి మాఘశుద్ధ పౌర్ణమి రోజు నుండి ఐదు రోజులు జరిగే జాతరకు తెలుగు రాష్ట్రాలే కాకుండా చుట్టుపక్కల ఐదారు రాష్ట్రాల నుండి కుల మతాలకి అతీతంగా వచ్చి స్వామి వారి దర్శించుకొంటారని అదే ఆనవాయితీ ప్రకారం కోరిన కోరికలు తీర్చే శ్రీ లింగమంతుల స్వామి వారి జాతర పిబ్రవరి 16 వ తేది నుండి 20 వ తేది వరకు ఐదు రోజులు పాటు అంగరంగ వైభవంగా జరుగుతుందని తెలిపారు.ఇప్పటికే స్వామి వారిని దాదాపు లక్షలాది మంది దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం గుట్ట చుట్టూ పరిసర ప్రాంతాలలో నిరంతరం పారిశుద్ధ్య కార్మికులు శుభ్రం చేస్తున్నారని,త్రాగు నీటి వసతి, భక్తుల కొరకు చలవ పందిర్లు ఏర్పాటు చేశామని తెలిపారు.పోలీస్ శాఖ వారు వాహనాలను దారి మళ్ళించి ట్రాఫిక్ ని నియంత్రిస్తున్నారని, లక్షలాది మంది భక్తులు వచ్చిన అందరికి స్వామి వారి దర్శనం జరిగేలా క్యూ లైన్ ఏర్పాటు చేశామని తెలిపారు.ఆర్ టి సి జాతర కొరకు ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సులను భక్తులు అధికంగా వినియోగిం చుకొంటున్నారని, భక్తులకి ఎలాంటి అసౌకర్యం కల్గించకుండా జిల్లా అధికార యంత్రాంగం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో మెంతేబోయిన,తండు వంశీయులు,భైరాని తేరాచీరల యాదవ పూజార్లు,దేవాలయ పాలకవర్గం,తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు : శంకర్‌పల్లి ఎంపీడీవో వెంకయ్య గౌడ్

శంకర్ పలి పిబవరి 18(ప్రజాకేత్రం):
అర్హులైన లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతాయని శంకర్‌పల్లి మండల అభివృద్ధి అధికారి



వెంకయ్య గౌడ్ అన్నారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్లపై ఎర్వగూడ గ్రామస్థులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఏపీపీ ద్వారానే ఆన్లైన్లో జరుగుతాయన్నారు. కార్యక్రమంలో అధికారులు అబ్దుల్ హసీన్ తదితరులు పాల్గొన్నారు.


# ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



ఏలేశ్వరం,ఫిబ్రవరి 18 (ప్రజాక్షేత్రం):
కాకినాడ జిల్లా, ఏలేశ్వరం మండల పరిధిలోని యర్రవరం గ్రామంలో ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం చేపట్టారు.స్థానిక నాయకులు మాజీ జడ్పీటీసీ జ్యోతుల పెదబాబు,బస్సా ప్రసాద్ మైరాల కనకారవు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎన్నికల అవగాహన కార్యక్రమానికి యం యల్ సి ఎన్నికల పరిశీలకులుగంటా నూకరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఎమ్మెల్సీ ఎన్నిక విధానం పట్ల స్థానిక నేతలతో ఓటర్లకు అవగాహన కల్పించారు అనంతరం గ్రామంలో వాటర్లకు కరపత్రాలు పంచారు. కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంను తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని వాటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా అబ్జర్వర్ నూకరాజు మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి సంక్షేమం జరగాలంటే ఒక కూటమి ప్రభుత్వాము వల్లే జరుగుతుందని తెలిపారు. రానన్న రోజుల్లో జాబ్ కాలండర్ ద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు ప్రతి ఒక్కరు ఉభయగోదావరి జిల్లా ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖరముకి తమ ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు తోట వెంకటేశ్వరరావు, యర్రాబత్తుల గోవిందనాయుడు, గంగిరెడ్ల మణికంఠ,ఆకుల నాని,తోట హరి తదితరులు పాల్గొన్నారు.

# బోనం ఎత్తుకున్న ఎమ్మెల్సీ కవిత

సూర్యాపేట,ఫిబ్రవరి 18 (ప్రజాక్షేత్రం):



పెద్దగట్టు లింగమంతుల స్వామికి ఎమ్మెల్సీ కవిత మంగళవారం బోనం ఎత్తుకొని లింగమంతుల స్వామిని దర్శించుకున్నారు. అనంతరం లింగమంతుల స్వామికి బోనం చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమం లో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి, నోముల భగత్,మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, మాజీ కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజ్ యాదవ్,బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొండాపూర్ లో కేసీఆర్ బర్త్ డే పై తప్పుడు ప్రచారం తగదు

**-బిఆర్ ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి.**



కొండాపూర్,ఫిబ్రవరి 18 (ప్రజాక్షేత్రం):
బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ బర్తడే ను సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో సంగారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కొండాపూర్ మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శిలతో పాటు ముఖ్య నేతలు మాజీ సర్పంచ్ లు ఎంపీటీసీలు,హాజరై పెద్ద ఎత్తున కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించామని బిఆర్ఎస్ కొండాపూర్ మండల ప్రధాన కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.కొండాపూర్ మండల కార్యకర్తలంతా నియోజకవర్గ కేంద్రం దగ్గర ఉండడంతో అక్కడికి తరలి వెళ్లామని కొన్ని పత్రికల్లో బిఆర్ఎస్ అధినేత మాజీ సీఎం కేసీఆర్ బర్త్ డే కొండాపూర్ మండలంలో నిర్వహించలేదని తప్పుడు వార్తలు రాయడం సరికాదన్నారు.కొండాపూర్ మండలంలోని బిఆర్ఎస్ ముఖ్య నేతలతో పాటు కార్యకర్తలు కొండాపూర్ మండలంలోని బిఆర్ఎస్ ముఖ్య నేతలతో పాటు కార్యకర్తలు,కెసిఆర్ అభిమానులు సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం తరలివచ్చి ఆనందంగా పుట్టిన రోజు జరుపుకున్నామని గోవర్ధన్ రెడ్డి చెప్పారు.అనంతసాగర్, సైదాపూర్ లో పుట్టినరోజు వేడుకలు చేశారని మీడియాకు సమాచారం ఇవ్వలేదన్నారు. కొంత మంది పనిగట్టుకొని బి ఆర్ ఎస్ పై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఇది మంచి పద్దతి కాదని గోవర్ధన్ రెడ్డి హితావు పలికారు. వాస్తవానికి కొండాపూర్ లో కెసిఆర్ పుట్టినరోజు వేడుకలు జరపలేదు. అన్ని మండలాల్లో జరిపినట్లుగా కొండాపూర్ మండలంలో కెసిఆర్ జన్మదిన వేడుకలు జరిపినందున వార్త పత్రికల్లో కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు జరుపలేరని కొన్ని దినపత్రికల్లో వార్త ప్రచురించారు.

# విమానంలో గేర్ సమస్య

**-శంషాబాద్ లో ఎమర్జెన్సీ ల్యాండింగ్ అయిన కార్గో విమానం**



రాజేంద్రనగర్,ఫిబ్రవరి 18 (ప్రజాక్షేత్రం):
శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో బ్లుడార్ట్ కార్గో విమానాన్ని అత్యవసరంగా ల్యాండ్ చేశారు.చెన్నై నుండి బయలుదేరిన కార్గో విమానంలో గేర్ సమస్య తలెత్తడంతో శంషాబాద్ ఎయిర్పోర్ట్ కు సమాచారం ఇవ్వగా శంషాబాద్ విమానాశ్రయంలో ల్యాండ్ కావలసిన అంతర్జాతీయ విమానాలను ఆపి బ్లుడార్ట్ కార్గో విమానాన్ని ల్యాండ్ చేసినట్లు ఏర్పోర్ట్ అధికారులు తెలియజేశారు. విమానంలో సమస్య తలెత్తగా అధికారులంతా విమానాన్ని సురక్షితంగా ల్యాండ్ చేసిన తర్వాత ఒక్కసారిగా అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

# ఆరు గ్యారంటిల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**-ఈనెల 20న జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి.**
**-చేవెళ్ల మండల ఆలూరు గ్రామంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీ డి ఎస్ యు) పోస్టర్ విడుదల.**
**-చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బి. శ్రీకాంత్**



చేవెళ్ల,ఫిబ్రవరి 18 (ప్రజాక్షేత్రం):
కాంగ్రెస్,రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను,420హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా చలో హైదరాబాద్ విజయవంతం చేయాలని తెలిపారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి డి ఎస్ యు) చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బి. శ్రీకాంత్ మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యం అంటూ తెలంగాణ రాష్ట్ర ప్రజానీకానికి కాంగ్రెస్ ఇచ్చిన హామీలు,చేసిన వాగ్దానాలు 14 నెలలు పూర్తవుతున్న అమలు కాలేదని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఎన్నికలలో ఇచ్చిన హామీలు, ప్రకటించిన పథకాలన్నీ అమలు చేస్తామని నేటికీ అమలు చేయలేక పోయారని విమర్శించారు.మోసపు వాగ్దానాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ నేడు అమలు చేయలేక కాలయాపన చేస్తుందన్నారు.రాబోయే స్థానిక ఎన్నికలలో పాలకులకు ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. పేదోడిని కొట్టి ఉన్నోనికి పెట్టు అనే చందంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని,గత బిఆర్ఎస్ ప్రభుత్వ విదానాన్ని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అవలంబిస్తుందని విమర్శించారు.తక్షణమే ప్రజలకు ఇస్తామన్న గ్యారెంటీలను,హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.దేశంలో మోడీ ప్రభుత్వం,రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రెండు ప్రజలపట్ల ఒకే వైఖరి కలిగి ఉన్నాయని, ప్రజలు చైతన్యమై పాలకులకు గుణపాఠం చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని హెచ్చరించారు.హామీలు, వాగ్దానాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, ఈనెల 20 వ తేదిన హైదరాబాద్ లో నిర్వహిస్తున్న ప్రదర్శన,సభకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రాఘవేందర్, నరేష్ ,శ్రీనాథ్, పోచయ్య, నర్సింలు, పాల్గొన్నారు.

# శంకర్‌పల్లి మున్సిపల్ కమిషనర్ యోగేష్ ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

శంకర్ పల్లి ఫిబ్రవరి 18 (ప్రజాక్షేత్రం):



శంకర్‌పల్లి మున్సిపల్ కమిషనర్ యోగేష్ ను మంగళవారం ఆయన కార్యాల యంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించి, మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ఆయనకు అభినందనలు తెలిపారు. కమిషనర్ యోగేష్ మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. కమిషనర్ ను కలిసిన వారిలో మాజీ వార్డు సభ్యుడు మధు, నాయకులు నామ నంద కుమార్, నందకిషోర్, చంద్రశేఖర్ ఉన్నారు.

# నిండు ప్రాణాన్ని బలి తీసుకున్న పట్నం మహేందర్ రెడ్డి హాస్పిటల్

**చేవెళ్ల,ఫిబ్రవరి 18(ప్రజాక్షేత్రం):**
వైద్యుల నిర్లక్ష్యంతో మహిళా మృతిచెందిన ఘటన రంగారెడ్డి జిల్లా చేవెళ్ల పట్టణంలోని సాధన పట్నం మహిందర్ రెడ్డి హాస్పిటల్ లో జరిగింది.బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. పూడూరు మండలం అంగడి చిట్టెంపల్లి గ్రామానికి చెందిన సుంచు మమత భర్త శ్రీశైలం (28) గర్భసంచి ఆపరేషన్ కోసం సాధన ఆస్పత్రిలో చేరింది. రెండ్రోజుల క్రితం వైద్యులు ఆమెకు ఆపరేషన్ చేశారు. సోమవారం ఉదయం మహిళకి ట్రీట్మెంట్ చేయడానికి సరైన ఎక్విప్మెంట్ లేదని ఉస్మానియా ఆసుపత్రికి రిఫర్ చేశారని తెలిపారు. ఆ సమయంలో ఆమెకి ఒక ఇంజక్షన్ ఇవ్వబోయి ఇంకొక ఇంజక్షన్ ఇచ్చినందుకు చనిపోయిందని వాళ్ళు తెలుపుతున్నారు.దాంతో గుట్టు చప్పుడు కాకుండా ఆస్పత్రి యాజమాన్యం ఆమెను హైదరాబాద్ లో ఒక ప్రైవేటు ఆసుపత్రికి రిఫర్ హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు.అప్పటికే ఆమె మృతి చెందినట్టు డాక్టర్లు ధ్రువీకరించారు. ఆస్పత్రి ఎదుట బంధువుల ఆందోళన మహిళకు ఆపరేషన్ జరిగిన రెండో రోజే మృతి చెందడంతో మృతురాలి బంధువులు ఆస్పత్రి ఎదుట ఆందోళన చేపట్టారు. మృతదేహంతో ఆస్పత్రి ఎదుట బైటాయించారు.ఆమె మృతికి వైద్యుల నిర్లక్ష్యమే కారణమని ఆరోపిస్తూ ఆస్పత్రి సిబ్బందితో వాగ్వివాదానికి దిగారు. గొడవ పెద్దదవుతుండటంతో విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి




చేరుకున్నారు. మృతురాలి బంధువులకు నచ్చజెప్పిరు.


**మమత భర్త ఆవేదన**

డాక్టర్ల నిర్లక్ష్యం వల్లే నా భార్య చనిపోయిందని భర్త శ్రీశైలం తెలిపారు.పట్నం మహేందర్ రెడ్డి హాస్పిటల్ లో గత మూడు రోజుల నుంచి ఇక్కడే ఉన్నాము మూడు రోజుల నుంచి నేను గమనించింది ఏమిటంటే ఇక్కడ ఉన్న స్టూడెంట్స్ ట్రీట్మెంట్ చేస్తున్నారు,ఏదైనా ఎమర్జెన్సీ ఉంటే డాక్టర్లకు వాట్సాప్ ద్వారా ఫొటోస్ పంపించి ట్రీట్మెంట్ చేస్తున్నారు.అసలు అలా చేయొచ్చా ఈ హాస్పిటల్లో నా భార్య ఒక్కటే కాదు ఇంకా ఎన్నో కేసులు ఇలానే చేశారని ఆరోపణలు ఉన్నాయి. నా భార్యకి ఏం జరిగింది ?ఏం చేశారు? నాకు తెలియాలి అని ఆరు పట్నం మహేందర్ రెడ్డి హాస్పిటల్ ని ప్రశ్నించారు. నా భార్యకు న్యాయం చేయాలని అధికారులను కోరుతున్నారు. రెండు రోజులు నా భార్య ఎంతో సంతోషంగా ఉంది యాక్టివ్ గా ఉంది కానీ వారు ట్రీట్మెంట్ సరింగా చేయక వేరే హాస్పటల్ కి రిఫర్ చేసి నా భార్యని చంపేశారు తగిన న్యాయం చేయాలని కోరారు.

**పట్నం మహేందర్ రెడ్డి హాస్పిటల్ నుంచి ప్రజలకు విముక్తి కలిగించండి**

పట్నం మహేందర్ రెడ్డి హాస్పిటల్ లో వాచ్మెన్ నుంచి డాక్టర్ల వరకు అందరూ నిర్లక్ష్యం వహిస్తున్నారని స్థానిక ప్రజలు తెలుపుతున్నారు.అక్కడ ఉన్న సిబ్బంది కూడా పేషంట్లని తీసుకురావడానికి కూడా విరక్తి వచ్చినట్టు ప్రవర్తిస్తారు.వచ్చిన ఈ పేషెంట్ కి ఒక మర్యాద ఉండదు సరైన సమయంలో వైద్యం అందదు వీటిపై ఎవరిని ప్రశ్నించాలి...? ప్రశ్నిస్తే మార్కెటింగ్ పి ఆర్ ఓ లు వచ్చి సంజాయిసి చెప్తారు. ఉన్న సమస్యని మాత్రం పరిష్కరించడానికి ప్రయత్నించరు కానీ అవతలను సంజాయిస్సి చెప్పి పంపిస్తారు.డాక్టర్లు సైతం వాళ్ళ రూములలో నిద్రిస్తారు అక్కడ ఉన్న ట్రైనింగ్స్ స్టూడెంట్స్ ట్రీట్మెంట్ అందిస్తారు.వాళ్లే డాక్టర్లు అయిపోయినట్టు ప్రవర్తిస్తారు. మరి పట్నం మహేందర్ రెడ్డి హాస్పిటల్ లో డాక్టర్లు ఉండి ఏం లాభం..? ఇటువంటి సంఘటనలు ఇంతకుముందు చాలానే జరిగాయి అంటూ స్థానిక ప్రజలు తెలుపుతున్నారు.ఇటువంటి హాస్పిటల్స్ నుంచి వైద్యులకు విముక్తి కలిగించాలని ప్రజలు కోరుతున్నారు.

## నేడు ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి పుట్టినరోజు వేడుకలు



**ఖమ్మం,ఫిబ్రవరి 18 (ప్రజాక్షేత్రం):**
ఖమ్మం./పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం జరగనున్నాయి.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల అభీష్టం మేరకు కేక్ కటింగ్ కార్యక్రమాలు. నిర్వహించనున్నారు. ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల బాధ్యులు,కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా ఎంపీ క్యాంప్ కార్యాలయం నుంచి మంగళవారం ఓ ప్రకటన వెలువడింది. ఉదయం 10:30 గంటలు కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో కేక్ కటింగ్ వేడుక ఉంటుంది. ఉదయం 11 గంటలు నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల ఎంపీ క్యాంపు కార్యాలయంలో కేక్ కటింగ్ నిర్వహిస్తారు.

## చలో తుని కార్యక్రమం

**-దాడిశెట్టి రాజా కు మద్దతు తెలిపిన ముదునూరు**

**ప్రత్తిపాడు,ఫిబ్రవరి 18 (ప్రజాక్షేత్రం):**
కూటమి ప్రభుత్వం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ,నాయకుల మీద చేస్తున్న దాడులపై,నిన్న జరిగిన కాకినాడ జిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, దాడిశెట్టి రాజా కి,మద్దతుగా ఈరోజు “చలో తుని” కార్యక్రమంనికి భారీ జన సమూహంతో బయలుదేరిన ప్రతిపాడు వైఎస్ఆర్సిపి నాయకులు,ఎంఎంఆర్



చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళి కృష్ణంరాజు ధర్మవరం గ్రామంలో నంది సెంటర్ వద్ద కృష్ణంరాజు వెళుతున్న వాహనాలను ఆపి న ప్రత్తిపాడు పోలీసు వారు. ఎస్పీ ఆదేశాల మేరకు 144 సెక్షన్ అమల్లో ఉందని తుని వెళ్ళుటకు పర్మిషన్ లేదని దిక్కరించిన వారి పై కఠిన చర్యలు తప్పవని సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ లక్ష్మీకాంతం మాట్లాడారు ముదునూరి మురళి కృష్ణంరాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కోసం పనిచేస్తూ పోలీసు వారు బెదిరించడం తగదని కూటమి చేస్తున్న దాడులు రాజ్యాంగ విరుద్ధమని ప్రజల్లో వైఎస్ఆర్సిపి పార్టీకి ఉన్న ఆదరణ చూసి ఇటువంటి దాడులు చేస్తుందని అన్నారు. ఈ ర్యాలీలో వైఎస్ఆర్సిపి అభిమానులు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆధునిక పద్ధతులు పాటించి లాభదాయకంగా వ్యవసాయ సాగు చేయాలి : జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**-చీమలపాడు గ్రామంలో రైతులతో ముచ్చటించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం,ఫిబ్రవరి 18(ప్రజాక్షేత్రం):**
ఆధునిక పద్ధతులను పాటించి లాభదాయకంగా వ్యవసాయ సాగు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్, సింగరేణి మండలం చీమలపాడు గ్రామంలో పర్యటించి రైతులతో వివిధ అంశాలపై మాట్లాడారు. చీమలపాడు గ్రామంలో వెంకటేశ్వర్లు రైతుకు చెందిన పామాయిల్ పంటను, శ్రీనివాసరావుకు చెందిన డ్రాగన్ ఫ్రూట్ పంటను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. డ్రాగన్ ఫ్రూట్ పంట,ఆయిల్ పామ్ సాగు,విద్యుత్,ఇతర సమస్యలపై పంట పొలం వద్ద చెట్టు నీడన క్రింద కూర్చొని జిల్లా కలెక్టర్ రైతులతో ముచ్చటించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ సాగునీటి వసతి ఎంత వరకు ఉంది,పంటల దిగుబడి,రైతులకు గిట్టుబాటు అవుతుందా వంటి పలు అంశాలను ఆరా తీసి పలు సూచనలు చేశారు.అటవీ ప్రాంతమైనందున విద్యుత్ కనెక్షన్లు పొలాలకు అధికంగా లేవని,సబ్సిడీతో పొలాల వద్ద మోటార్లకు సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరాకు చర్యలు చేపడతామని అన్నారు. ఆసక్తి, అర్హత కలిగిన ప్రతి రైతుకు సోలార్ ప్యానల్స్ దశల వారీగా ఏర్పాటు చేస్తామని అన్నారు.ఆయిల్ పామ్ పంట సాగు వల్ల చాలా లాభాలు ఉంటాయని,అంతర్ పంటల ద్వారా మొదటి 3 సంవత్సరాలు ఆదాయం వస్తుందని,ఆయిల్ పామ్ పంట దిగుబడి ప్రారంభమైన తర్వాత సంవత్సరానికి లక్షకు తగ్గకుండా రైతులు ఆదాయం సంపాదిస్తారని అన్నారు. డ్రాగన్ ఫ్రూట్ పంటకు కోతుల సమస్య ఉందని,సోలార్ ఫెన్సింగ్ వేయడం ద్వారా సమస్య పరిష్కారమయ్యే అవకాశాలు ఉంటాయని కలెక్టర్ రైతులకు సూచించారు. డ్రాగన్ ఫ్రూట్ పంట ఎక్కడ అమ్ముతున్నారో తెలుసుకున్న కలెక్టర్, రైతుల వద్ద నుంచి



నేరుగా కొనుగోలు చేసేలా కార్యాచరణ చేయాలని వ్యవసాయ అధికారిని ఆదేశించారు.మోర్,డి మార్ట్ వంటి షాపులతో మాట్లాడి పెద్దగా పంట పండే గ్రామాలకు నేరుగా వచ్చి కొనుగోలు చేసేలా చూడాలని అన్నారు. డ్రాగన్ ఫ్రూట్ పంట ఒకసారి వేస్తే 20 సంవత్సరాల వరకు పంట వస్తుందని, నేరుగా రైతుల నుంచి కొనుగోలు చేసేలా చేస్తే రైతులకు అధిక లాభాలు వస్తాయని ఆ దిశగా మన కార్యాచరణ ఉండాలని కలెక్టర్ అన్నారు.ప్రజలకు కూడా డ్రాగన్ ఫ్రూట్ మొక్కలు పంపిణీకి చర్యలు చేపట్టాలని అన్నారు.డ్రాగన్ పంటల వద్ద సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటుకు ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ తెలిపారు.రైతు పొలాల సాయిల్ టెస్టింగ్ పకడ్బందీగా చేయాలని అన్నారు.వేసవి కాలంలో మట్టి పరీక్షలు చేయాలని, రాబోయే నెల నుంచి సామర్థ్యం ప్రకారం మట్టి నమూనా పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు.అటవీ రక్షణ చట్టాల కారణంగా విద్యుత్తు లైన్లు ఏర్పాటు కష్టతరం అవుతుందని అన్నారు. రైతులకు అవసరమైన సోలార్ ప్యానల్స్ ఏర్పాటుకు కార్యాచరణ ప్రారంభిస్తామని తెలిపారు.రైతుల పంటలు ఎండిపోకముందే ట్రాన్స్ ఫార్మర్ మరమ్మత్తు పనులు వేగవంతంగా పూర్తి చేస్తామని అన్నారు.గ్రామంలో రోడ్డు సమస్య ఉందని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకుని రాగా, అటవీ నిబంధనలకు లోబడి గ్రామాలలో అవసరమైన మట్టి రోడ్ల ఏర్పాటుకు ఉపాధి హామీ క్రింద చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. అనర్హులకు ఎవరైనా ఇందిరమ్మ ఇండ్లు అందితే వివరాలు అందిస్తే విచారించి చర్యలు చేపడతామని,అదే విధంగా అర్హులందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లు తప్పనిసరిగా మంజూరు చేయడం జరుగుతుందని, మొన్న పెట్టిన జాబితా తొలి జాబితా మాత్రమేనని ఎటువంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని కలెక్టర్ భరోసా కల్పించారు. ఉపాధి హామీ క్రింద రైతులకు నీటిగుంటలు ఏర్పాటుకు అవకాశం ఉందని,అవసరం, ఆసక్తి గల రైతులు ముందుకు వస్తే వారి పొలాలలో ఉపాధి హామీ నిధులు వినియోగించి నీటి గుంటలు ఏర్పాటు చేస్తామని కలెక్టర్ అన్నారు.

గ్రామ సభలలో తీర్మానం చేస్తే పనులు ప్రారంభమవుతాయని అన్నారు. చెరువు నీళ్లు వినియోగించేలా చెక్ డ్యాం నిర్మాణ అవకాశాలు పరిశీలిస్తామని అన్నారు. సన్న రకం వడ్లకు సంబంధించి బోనస్ నివేదికలు ప్రభుత్వానికి అందాయని, ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే నిధులు విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. రైతు రుణమాఫీ సాంకేతిక సమస్యలను పరిష్కరించి అర్హులైన రైతులందరికీ అందేలా చర్యలు చేపడతామని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, సింగరేణి మండల తహసిల్దార్ సంపత్ కుమార్,ఎంపీడీవో సురేందర్,విద్యుత్ శాఖ ఏడి ఆనంద్,ఉద్యానవన శాఖ అధికారి వేణు,పంచాయతీ సెక్రటరీ కె. రామకృష్ణ,ఆర్ ఐ, ఏ.పి ఓ.,సంబంధిత అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.


## కల్వకుంట్ల తారక రామారావుకి స్వాగతం పల్కిన బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు



**మహేశ్వరం,ఫిబ్రవరి 18 (ప్రజాక్షేత్రం):**
ఆమనగల్ రైతు మహాధర్నాకు వీచేస్తున్న యంగ్ అండ్ డైనమిక్ లీడర్ బీ ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మన కల్వకుంట్ల తారకరామారావుకి స్వాగతం పలకడానికి అమీర్పేట్ బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు.

## విశాఖ దక్షిణ కోస్తా రైల్వే జోన్ ప్రాంతాన్ని సందర్శించిన బిజెపి నాయకులు

**విశాఖపట్నం,ఫిబ్రవరి 18(ప్రజాక్షేత్రం):**
విశాఖపట్నం దక్షిణ కోస్తా రైల్వే జోన్ గా ప్రకటించినటువంటి ప్రాంతంలో మంగళవారం ఉదయం భారతీయ జనతా పార్టీ విశాఖ పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు మంతెన మురళి పరశు రామరాజు,కేంద్ర ప్రభుత్వం సహకారంతో నిర్మిస్తున్నటువంటి విశాఖ రైల్వే జోన్ ప్రధాన కార్యాలయ ప్రదేశాన్ని సందర్శించి,భూసాంద్రత పరీక్ష( సాయిల్ టెస్ట్ )జరుగుతున్నటువంటి వివరాల్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విశాఖ పార్లమెంటు జిల్లా అధ్యక్షులు మంతెన పరశు రామ రాజు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రజల యొక్క ఆకాంక్షను, ఉత్తరాంధ్ర వాసుల చిరకాల కోరికను నెరవేర్చుతున్నటువంటి కేంద్ర ప్రభుత్వానికి, మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి ఆంధ్రప్రదేశ్ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేసినారు.దక్షిణ కోస్తా రైల్వే జోన్ కోసం విశాఖ నగరంలోని ముడసర్ల లోవ ప్రాంతంలో 54 ఎకరాల భూమిని కేటాయించడం జరిగిందని,దానిలో భాగంగా సోయిల్ టెస్ట్ నిర్వహించి దాని యొక్క రిపోర్టు వచ్చిన తర్వాత భవన నిర్మాణం పనులను ప్రారంభించడం జరుగుతుందని తెలపడం జరిగింది.విశాఖ రైల్వే జోన్ జోన్ అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ కొరకు టెండర్ ప్రక్రియ కూడా ప్రారంభమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయిల్ టెస్టింగ్ ఏజెన్సీవర్మ , భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ మంతెన మురళి పరశురామరాజు,ఆరిలోవ మండల బీజేపీ అధ్యక్షుడు కొండపల్లి సతీష్ బాబు,ఈస్ట్ కన్వీనర్ మురళీమోహన్ రాజు,బీజేపీ నాయకులు తిప్పనబోయిన కోటేశ్వరరావు, ఆరిలోవ మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి లక్ష్మణరావు,మండల ఉపాధ్యక్షురాలు పలుకుర్తి మీనాక్షి మరియు కూటమి నేతలు పాల్గొన్నారు.



## రికవరీ మేళా వివరాలు వెల్లడించిన సీపీ శంఖ బ్రాత బాగ్చి

**విశాఖపట్నం,ఫిబ్రవరి 18(ప్రజాక్షేత్రం):**
విశాఖ పోలీస్ కమిషనరేట్ పరిధిలో జనవరి నెల రికవరీ మేళా వివరాలు వెల్లడించారు.సీపీ శంఖ బ్రాత బాగ్చి అయన మీడియాతో మాట్లాడుతూ జనవరి నెలలో 106 చోరీ కేసులు నమో దయ్యాయి వాటిలో 66 కేసులను చేదించాం ఈ 66 కేసులలో 74 నిందితులను అరెస్ట్ చేశాం నిందితుల నుంచి 47 లక్షల విలువైన సొత్తును స్వాధీనం చేసుకున్నాం జనవరి నెలలో 45 లక్షల విలువైన 300 మొబైల్ ఫోన్లను రికవరీ చేశాం విశాఖ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రతినెల రికవరీ పెరుగుతూ వస్తుంది కేసులను చేదించడంలో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్న పోలీస్ సిబ్బందికి అభినందనలు.




**క్రికెట్ బెట్టింగ్:**
క్రికెట్ బెట్టింగ్ కేసులో ఇప్పటి వరకు 12 మందిని అరెస్ట్ చేసాం. క్రికెట్ బెట్టింగ్ లో మోసపోయిన వారు ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదులు చేయాలి ఐపీఎల్ మ్యాచ్ లు నేపథ్యంలో క్రికెట్ బెట్టింగ్ జరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో నిఘా పెంచాము క్రికెట్ బెట్టింగ్ వలన ఎవరు నష్టపో కూడదు.

**భద్రత:**
ఈరోజు బీచ్ రోడ్డులో లారీ ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని బ్లాక్ స్పాట్ గా గుర్తించాం భవిష్యత్ లో ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటాం.

## TH జూనియర్ కాలేజ్ యజమాన్యంపై ఇప్పటివరకు చర్యలు ఏవి.?

**-పిడిఎస్ యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పి శ్రీనివాస్.**
**-అనుమతి లేని స్కూల్ని నడుపుతున్న ఆల్మస్ యజమాన్యం**
**-నిద్ర వ్యవస్థలో విద్యాధికారులు**

**తాండూర్ ఫిబ్రవరి 18 (ప్రజాక్షేత్రం):**
తాండూరు పట్టణంలో %ఌ% జూనియర్ కళాశాల పేరుమీద ఎటువంటి అనుమతి లేకుండా నడుపుతున్న ఆల్మస్ విద్యా సంస్థ యజమాన్యంపై ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోలేదో తెలియజేయాలని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పిడిఎస్ యు జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ ప్రశ్నించారు. ఈ క్రమంలో కాలేజీ పైన తక్షణమే చర్యలు తీసుకోవాలని స్థానిక సబ్ కలెక్టర్ ఆఫీసులో ఫిర్యాదు చేయడం జరిగింది అని శ్రీనివాస్ వెల్లడించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఆలామ్స్ విద్యాసంస్థ యజమాన్యం అనుమతి లేని %ఌ% కళాశాల నడపడమే కాకుండా, అపెక్స్ పార్కు పక్కన అనుమతి లేని స్కూల్ని యదేచ్ఛగా నడుపుతున్నప్పటికీ ఇప్పటివరకు విద్యాధికారులు ఎందుకు చర్యలు తీసుకోలేదు తెలియజేయాలని డిమాండ్ చేశారు.అనుమతి లేని స్కూళ్లపైన అధికారులకు ఎందుకింత అలసత్వం వహిస్తున్నారో ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం కూడా ఉందని ఈ సందర్భంగా పేర్కొనడం జరిగింది. అకాడమిక్ ఇయర్ 2024-25 పూర్తి కావస్తున్న అనుమతులు లేకుండా జూన్ నుండి నేటి వరకు తమ ఇష్టానుసారంగా తరగతులు నిర్వహిస్తూ తాండూరు పట్టణంలో ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు నడుస్తున్నప్పటికీ విద్యాధికారులు ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం పై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని అన్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు విచారించి చట్టపరమైన చర్యలు తీసుకోకపోతే త్వరలోనే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని శ్రీనివాస్ హెచ్చరించారు.



## ఎస్సీ వర్గీకరణ ఏకసభ్య కమిషన్ కాలపరిమితి పొడిగింపు

**హైదరాబాద్ ఫిబ్రవరి 18(ప్రజాక్షేత్రం):**
ఎస్సీ వర్గీకరణ అంశంపై హైకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ డాక్టర్ షమీమ్ అక్తర్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిషన్ కాలపరిమితిని తెలంగాణ ప్రభుత్వం మరోసారి పొడిగించింది. తెలంగాణలో ఎస్సీ వర్గీకరణపై సమగ్ర అధ్యయనం చేసేందుకు జస్టిస్ డాక్టర్ షమీమ్ అక్తర్ నేతృత్వంలో ఏకసభ్య కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఎస్సీ వర్గీకరణపై అధ్యయనం చేసి సిఫార్సు చేసేందుకు జస్టిస్ షమీమ్ అక్తర్ ఏకసభ్య కమిషన్‌గా గత ఏడాది నవంబర్ 11వ తేదీన బాధ్యతలు చేపట్టారు. వర్గీకరణపై సమగ్ర అధ్యయనం చేసి రెండు నెలల్లో నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం కోరింది. మొదటిసారి, జనవరి




10వ తేదీన గడువు ముగియడంతో ఈ కమిషన్ కాలపరిమితిని ఫిబ్రవరి 10 వరకు పొడిగించారు. కమిషన్ ఇటీవలే ప్రభుత్వానికి నివేదికను సమర్పించింది. అయితే, ఈ నివేదికపై అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో అభ్యంతరాలను పునఃపరిశీలించాలని సూచిస్తూ కమిషన్ కాలపరిమితిని మార్చి 10వ తేదీ వరకు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది.

సినిమా

ప్రజాక్షేత్రం

బుధవారం 19 - 02 - 2025







# మా రెమ్యునరేషన్‌తోనే ఈ బిల్డింగ్ నిర్మించాం

కోలీవుడ్ టాప్ హీరో సూర్య, కార్తీ కుటుంబ సభ్యులు అందరూ చెన్నైలోని ఒక ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్నారు. వారి కుటుంబ ఆధ్వర్యంలో నడుస్తున్న అగరం ఫౌండేషన్ నూతన కార్యాలయాన్ని ప్రారంభోత్సవంలో సందడిగా కనిపించారు. ఈ కార్యక్రమంలో సూర్య తండ్రి నటుడు శివకుమార్, సోదరి బృందా, జ్యోతికతో పాటు వారి పిల్లలు అందరూ పాల్గొన్నారు. సుమారు ఏడాది తర్వాత ఈ కార్యక్రమం కోసం ముంబై నుండి చెన్నైకి జ్యోతిక పిల్లలతో పాటు వచ్చారు. అగరం ఫౌండేషన్ అనేది నటుడు సూర్య నేతృత్వంలోని ఎడ్యుకేషనల్ ఫౌండేషన్. గత 20 సంవత్సరాలుగా, అతని కుటుంబ సభ్యులు అట్టడుగు ఆర్థిక వర్గాల విద్యార్థులకు వారి కలలను సాధించడంలో సహాయం చేస్తున్నారు. చెన్నైలో ఫౌండేషన్ కొత్త కార్యాలయాన్ని ఇటీవల ప్రారంభించారు. తమిళంలో అగరం అంటే 'అ'కారం... అంటే తొలి అక్షరం అని సూర్య తెలిపారు. ఈ ఫౌండేషన్‌కు తెలుగువారు భారీ స్థాయిలో విరాళాలు అందించినట్లు గతంలో సూర్య ఒక ఇంటర్వ్యూలో తెలిపారు. అయితే, బిల్డింగ్ నిర్మాణానికి సంబంధించి తమ సొంత డబ్బుతో నిర్మించామన్నారు. సుమారు 20 ఏళ్ల పాటు కష్టానికి ప్రతిఫలం ఈ భవనం అంటూ ఆయన చెప్పుకొచ్చారు. పిల్లల విద్య కోసం తమ సంస్థకు వచ్చిన విరాళాల నుంచి ఒక్క రూపాయి కూడా బిల్డింగ్ నిర్మాణం కోసం ఉపయోగించలేదన్నారు. సినిమా నుంచి తమకు వచ్చిన రెమ్యునరేషన్‌లో కొంత మొత్తాన్ని దాచిపెట్టి నిర్మించామన్నారు. ప్రస్తుతం ఏడాదికి 700–800 మందికి మాత్రమే సహాయం చేయగలుగుతున్నామని ఆయన అన్నారు. భవిష్యత్‌లో ఈ సంఖ్యను పెంచేందుకే ఈ భవన నిర్మాణం చేశామని ఆయన తెలిపారు. సూర్య తండ్రి శివకుమార్ అతని కుటుంబ సభ్యులు చాలా అరుదుగా బహిరంగంగా కనిపిస్తారు. ఈ ఫోటోలలో ఆయన సతీమణి లక్ష్మితో పాటు వారి కుటుంబ సభ్యులు అందరూ ఉన్నారు. ప్రస్తుతం నెట్టింట వీడియోలతో పాటు ఫోటోలు కూడా వైరల్ అవుతున్నాయి.

# షాహిద్‌తో ఉన్న ఈ చిన్నారి గుర్తుందా..?



సినిమా ఇండస్ట్రీలో హీరోయిన్స్ సినిమాలతో కంటే సోషల్ మీడియాతోనే ఎక్కుగా అభిమానులను పలకరిస్తూ ఉంటారు. హీరోయిన్స్ ఫోటోలను నెటిజన్స్ సోషల్ మీడియాలో ఎప్పటికప్పుడు తెగ షేర్ చేస్తూ ఉంటారు. సందర్భం ఏదైనా సరే ఆ హీరోల ఫోటోలు, లేదా హీరోయిన్స్ ఫోటోలు నెట్టింట దర్శనమిస్తూ ఉంటాయి. తాజా ఓ హీరోయిన్ చైల్డ్ హుడ్ ఫోటో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. పై ఫొటోలో షాహిద్ కపూర్ తో ఉన్న నటి ఎవరో గుర్తుపట్టారా.? ఆమెకు తెలుగులో విపరీతమైన క్రేజ్ ఉంది. అంతే కాదు నార్త్ లోనూ ఈ భామను ఓ రేంజ్ ఫాలోయింగ్ ఉంది. 12 ఏళ్ల వయసులోనే స్టార్ హీరోయిన్ రేంజ్ ను అందుకుంది. ఇంతకూ ఆమె ఎవరో కనిపెట్టరా.? పెద్ద కష్టమేమీ కాదు. పై ఫొటోలో స్కూల్ డ్రస్ లో క్యూట్ గా ఉన్న ఆ చిన్నది. ఇప్పుడు కుర్రాళ్లను కవ్విస్తున్న హాట్ బ్యూటీ. చేసింది తక్కువ సినిమాలే కానీ తన నటనతో మెప్పించింది. అలాగే విమర్శకుల ప్రశంసలు కూడా అందుకుంది. ఇప్పుడు గ్లామర్ గేట్లు ఎత్తేసి.. ఓ రేంజ్ లో అందాలు ఆరబోస్తుంది. ఆమె మరెవరో కాదు క్రేజీ భామ అవికా గోర్. చిన్నారి పెళ్లికూతురు సీరియల్ ద్వారా పాపులర్ అయ్యింది ఈ ముద్దగుమ్మ. ఈ సీరియల్ తో తెలుగు, హిందీ భాషల్లో అభిమానులను సొంతం చేసుకుంది. ఆతర్వాత టీనేజ్ లో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. తెలుగులో ఉయ్యాలా జంపాల సినిమాతో హిట్ అందుకుంది. ఈ సినిమాలో తన క్యూట్ పర్ఫామెన్స్ తో ప్రేక్షకులకు దగ్గరయింది. ఆతర్వాత వరుసగా సినిమాలు చేసింది. కానీ ఈ అమ్మడు స్టార్ హీరోయిన్ గా గుర్తింపు తెచ్చుకోలేకపోతుంది.



# దాన్ని దాచిపెట్టా

సాయిపల్లవి.. ఈ పేరుకు రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాదు, దక్షిణ భారతదేశం అంతటా ప్రత్యేకమైన ఫ్యాన్ బేస్ ఉంది. ఆమె అందం, హుందాతనంకి అభిమానులు ఫిదా అయిపోతుంటారు. గ్లామరస్ రోల్స్‌కి దూరంగా ఉంటూనే తన నటనతో కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్నారు సాయిపల్లవి. అయితే తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె ఓ ఆసక్తికర విషయాన్ని బయటపెట్టారు. అదేంటో కాదు.. ఆమె జాతీయ అవార్డు అందుకోవాలని ఆశపడుతున్నారట. అందుకోసం ఓ వస్తువును కూడా దాచి పెట్టిందట ఈ సుందరి. సాయిపల్లవి నటించిన 'గార్గి' చిత్రానికి జాతీయ అవార్డు వస్తుందని అంతా అనుకున్నారు. కానీ, చివరకు నిరాశే ఎదురైంది. ఓ ఇంటర్వ్యూలో సాయిపల్లవి ఏం చెప్పిందంటే.. తనకి 21 సంవత్సరాల వయస్సు ఉన్నప్పుడు వాళ్ల మామ్మ ఓ చీర ఇచ్చిందని.. అది తన పెళ్లిలో కట్టుకోమని చెప్పినట్లు సాయిపల్లవి పేర్కొన్నారు. అయితే ఆ తర్వాత మూడు సంవత్సరాలకే తాను ఇండస్ట్రీకి వచ్చానని.. వచ్చిన తొలినాళ్లలో ఏదో ఒక ప్రతిష్టాత్మక అవార్డు అందుకుంటానని నమ్మకం ఉండేదని.. అప్పట్లో జాతీయ అవార్డు ఎంతో గొప్ప కాబట్టి అదే తనని వరిస్తుందని భావించినట్లు తెలిపారు. ఆ అవార్డు అందుకున్న రోజు తాను ఆ చీర కట్టుకుందామని నిర్ణయించుకున్నట్లు పేర్కొన్నారు.



# అదీ నాకు దక్కిన అదృష్టం

తనకు పట్టిన అదృష్టం గురించి నటి మీనాక్షి చౌదరి చెబుతూ తెగ సంబరపడిపోతోంది. కెరీర్ ప్రారంభంలో చిన్న హీరోల సరసన నటిస్తూ మంచి బ్రేక్ కోసం ఎదురుచూసిన ఈ బ్యూటీ ఆ తర్వాత స్టార్ హీరోలతో కలిసి నటించే అవకాశం రావడంతో పాపులర్ అయ్యింది. ముఖ్యంగా తెలుగులో మహేష్ బాబు కథానాయకుడిగా నటించిన గుంటూరు కారం చిత్రంలో నటించే అవకాశాన్ని పొందింది. ఆ చిత్రంలో పెద్దగా నటించడానికి అవకాశం లేకపోయినా బాగానే గుర్తింపు పొందింది. కోలీవుడ్‌లోనూ అలాంటి అవకాశంతోనే పాపులర్ అయ్యింది. నటుడు విజయ్ కథానాయకుడిగా నటించిన గోట్ చిత్రంలో ఆయనకు జంటగా నటించే అవకాశం రావడం, అందులోనూ ఈమె పాత్ర ఒక పాట, రెండు మూడు సన్నివేశాలకే పరిమితమైనప్పటికీ గుర్తింపు మాత్రం బాగానే వచ్చింది. అయితే ఈ చిత్రం నటించడానికి అంగీకరించి తొందరపడ్డాను అనే అభిప్రాయాన్ని నటి మీనాక్షి చౌదరి ఇటీవల ఒక భేటీలో వ్యక్తం చేయడం విశేషం. ఏదేమైనా సింగపూర్ సలూన్ అనే చిన్న చిత్రంతో కోలీవుడ్‌కు ఎంట్రీ ఇచ్చిన మీనాక్షి.. ఆ తర్వాత విజయ్ ఆంటోని కథానాయకుడు నటించిన కొలై చిత్రంలో ముఖ్య పాత్రలో నటించింది. ఆ తర్వాత గోట్ చిత్రంలో దళపతి విజయ్‌కి జంటగా నటించే అవకాశం వరించింది. అదేవిధంగా దుల్కర్ సల్మాన్‌కు జంటగా నటించిన లక్కీ భాస్కర్ చిత్రం తెలుగు, తమిళ భాషల్లోనూ మంచి విజయాన్ని అందుకుంది. ఇకపోతే ఇటీవల ఈమె తెలుగులో వెంకటేష్ సరసన నటించిన సంక్రాంతికి వస్తున్నాం చిత్రం కూడా మంచి విజయాన్ని సాధించడంతో చాలా ఖుషీలో ఉంది. కాగా నటి మీనాక్షి చౌదరి ఇటీవల ఒక భేటీలో పేర్కొంటూ గత ఏడాది తనకు చాలా ప్రత్యేకంగా గుర్తుండిపోతుందని చెప్పింది. సినిమాల్లో చాలా ఏళు ్లగా అనుభవం ఉన్న చాలామందికి వైవిధ్య భరిత కథల్లో నటించే అవకాశాలు ప్రస్తుతం లభించడం లేదని, అలాంటిది తన కెరీర్ ఆరంభ దశలోనే పలు వైవిధ్య భరిత కథల్లో నటించే అవకాశాలు రావడం సంతోషంగా ఉందని చెప్పుకొచ్చింది. అన్నట్టు ఇటీవల గ్లామర్ విషయంలో ఈ అమ్మడు మోతాదును పెంచిందనే చెప్పాలి.

# లవ్ ఎంటర్‌టైనర్ 'కాలగమనం'



పిపిఆర్ ఫిలిమ్స్ పతాకంపై రాజా బిరుదుల, లావణ్య రామారావు, చినబాబు ప్రధాన పాత్రధారులుగా సుధాకర్ బుర్రి దర్శకత్వంలో తెరకెక్కిన లవ్, యూత్ ఫుల్ ఎంటర్టైనర్ "కాల గమనం'. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్ర ఫస్ట్ లుక్ పోస్టర్‌ను ఏపీ ఫిలిం ఛాంబర్ అధ్యక్షులు, హరిహర వీరమల్లు నిర్మాత ఏయం రత్నం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఫిలిం ఛాం బర్ సెక్రటరీ మోహన్ గౌడ్‌తో పాటు చిత్ర యూనిట్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్మాత ఏయం రత్నం మాట్లాడుతూ.. 'ఈ సినిమా టైటిల్ కాలగమనం ఇప్పటి పరిస్థితు లు అనుగుణంగా ఉన్నట్టుంది. ఈ సినిమా సక్సెస్ అయ్యి నిర్మాతకు మంచి పేరు రావాలని కోరుకుంటున్నాను'అని అన్నారు. చిత్ర దర్శక నిర్మాత సుధాకర్ బుర్రి మాట్లా డుతూ 'లెజెండరీ ప్రొడ్యూసర్ ఏయం రత్నం గారు మా పోస్టర్‌ను ఆవిష్కరించడం మా అదృష్టంగా భావిస్తున్నాము. సక్సెస్ ఫుల్ చిత్రాలకు కేరాఫ్ అడ్రస్ గా నిలిచిన ఆయన చేతులు మీదుగా ఈ పోస్టర్ ఆవిష్కరణ జరగటం మాకు ఎంతో బలాన్ని ఇచ్చింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలన్ని పూర్తయ్యాయి. మార్చి చివరలో ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నాం' అని తెలిపారు. హీరో రాజా మాట్లాడుతూ.. 'నేను ఈ చిత్రంలో నటించినందుకు గర్వపడుతున్నాను. ఈ చిత్రం తప్పకుండా నాకు ఓ ల్యాండ్ మార్క్ అవుతుందని ఆశిస్తున్నాను'అని పేర్కొన్నారు.

Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at M R P Publications, #6-3-1880,Vanasthalipuram,Ranga Reddy(Dist),Hyderabad, Telangana 500070. Published at H.NO. 2-50, Shankar palli, Ranga Reddy, Hyderabad, Telangana 501203. Editor : K PRAVEEN KUMAR. Phone number 9177920459 , email : prajakshetram1@gmail.com , https://prajakshetram.in , RNI NO. TELTEL/12330